
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 31, మే 2024 16 పేజీలు





- ఇరుకు గదులు, అద్దె భవనాల్లోనే హాస్టళ్ల నిర్వహణ
- అసౌకర్యాల నడుమ కాలం వెళ్ళదీస్తున్న విద్యార్థులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



# సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్స్

భువనగిరి, ప్రభాతవార్త : అరకొర సౌకర్యాల నడుమ హాస్టల్‌లు కొనసాగుతున్నాయి. త్వరలో విద్యాసంవత్సరం ప్రారంభం కానుండడంతో సంక్షేమ హాస్టల్స్ తెరుచుకోనున్నాయి. జిల్లాలో అనేక సంక్షేమ హాస్టల్స్ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు హాస్టల్స్‌లో మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం ఆశించిన స్థాయిలో నిదులు మంజూరుకు నోచుకోకపోతుండడంతో వసతి గృహాలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అనేక హస్టళ్ల పరిసరాల్లో పిచ్చిమొక్కలతో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. పరిశుభ్రమైన నీటి వసతి లేకపోవడమే కాకుండా ఇరుకు గదులు, సిమెంట్ పెచ్చులు ఊడిపోయి అద్దె భవనాల్లో వసతి పొందాల్సిన దుస్థితి నెలకొనడంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటనలు సైతం లేకపోలేదు. ఇటీవల జిల్లా కేంద్రంలో కలుషిత ఆహారం తిని ఒక విద్యార్థి మరణించడంతో పాటు పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురి అధికార యంత్రాంగాన్నే కుదిపేసిన మరో 15 రోజుల్లో హస్టల్ తెరుచుకోనుండడంతో అటువైపు అధికార యంత్రాంగం దృష్టి సారించకపోతున్న తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు గురుకుల పాఠశాలలు, మహ్మాత జ్యోతిరావుపూలే ఐదు గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నాయి.

2వ పేజీలో...



- ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 ప్రాజెక్టులు
- మొదటి విడతగా 689 కేంద్రాల ఉన్నతీకరణ
- ఎన్నికల కోడ్ ముగియగానే అమలకు శ్రీకారం

## అంగన్ వాడీల బలోపేతానికి కార్యాచరణ

ప్రభాతవార్త, సూర్యాపేట: అంగన్ వాడీ కేంద్రాల బలోపేతం పై ప్రభుత్వము దృష్టి సారించింది. మొదటి విడతగా పలు కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా కార్యాచరణను రూపొందించింది. 2024-25 విద్యా సంవత్సరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు కేంద్రాలకు మహర్ధశ కలగనుంది. ఈ మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా తీర్చిదిద్ది వచ్చే విద్యా సంవత్సరంలో అందుబాటులోకి తేవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సితక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పిల్లల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు విన్నపాలు సమర్పించిన నేపథ్యంలో ప్రభుత్వము ఈ నిర్ణయం తీసుకుంది. అంగన్ వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు ప్రయోజనం కలగనుంది. అంగన్ వాడీ అంటే భారతదేశంలో ఒక రకమైన గ్రామీణ శిశు సంరక్షణ కేంద్రం. చిన్నారులకు పోషకాహారాన్ని అందించి పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయి.

2వ పేజీలో...



- పొద్దున కేక్‌తో సంబరం, రాత్రి మద్యంతో చిందులు
- నూతన పోకడలతో మత్తులో చిత్తవుతున్న యువత

## పుట్టిన రోజు విందులు రాత్రుళ్లు చిందులు

హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త : యువత పుట్టిన రోజుల పేరుతో చేస్తున్న విందులు, మద్యంతో చేస్తున్న చిందులు నేడు ఆధునిక సమాజంలో ఫ్యాషన్‌గా మారింది. యువకులలో వస్తున్న కొత్త పోకడలు వారిని మద్యం, సిగరెట్, గంజాయి వంటి వాటికి బానిసలుగా మారుస్తున్న పరిస్థితి నేటి సమాజంలో ఎక్కడ చూసినా కనపడుతుంది. స్నేహితులలో కానీ, బంధువుల్లో కానీ నేడు యువకులంతా ఉదయం వేళ పుట్టిన రోజు పేరుతో కేక్‌తో మురిపించి ఆ తర్వాత రాత్రి మద్యం, సిగరెట్, ఇతర మత్తు పదార్థాలు సేవించి మటన్, చికెన్‌తో విందులు చేసుకొని తాగి ఊగుతున్న పరిస్థితులు నిత్యం దర్శనమిస్తున్నాయి. టెక్నాలజీ పెరిగిన తర్వాత యువత సెల్‌ఫోన్ వాడకాలు పెరిగి ఒకప్పుడు ప్రముఖ నగరాల్లో, పట్టణాల్లో ఉండే ఈ పుట్టిన రోజుల వేడుకల సంస్కృతి నేడు గ్రామీణ ప్రాంతాలకు కూడా పాకింది.



మధ్యపేజీలో...

# సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్స్

మొదటి పేజీ తరువాయి

బీసీ, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 16 వసతి గృహాలు కొనసాగుతుండగా అందులో ఐదు హాస్టల్స్ అద్దె భవనాలు కొనసాగుతున్నాయి. నిత్యం సమస్యల సుడిగుండంలో ఉన్న ఆ ఇరుకు గదుల్లో వసతి పొందాల్సిన దుస్థితి నెలకొన్నా మరమ్మత్తు పనులు చేపట్టడానికి అధికార యంత్రాంగం నిధులు లేవని దాటవేసే ధోరణి అవలంభిస్తున్నారే తప్ప తమ గోస పట్టించుకునే నాధుడే కరువ్వడాని వసతి గృహాల్లో ఉన్న పలువురు విద్యార్ధులు వాపోతున్నారు. పోస్టుమెట్రిక్ 5 వసతి గృహాలు కొనసాగుతుండగా అందులో నాలుగు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 హాస్టల్స్ కొనసాగుతున్నాయి. షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 19 వసతి గృహాలు నిర్వహిస్తుండగా అందులో 1481 మంది విద్యార్ధులు విద్యాభోధన చేసినట్లు అదికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా యాదాద్రి జిల్లా గుండాల మండలంలో రూ.80లక్షలతో బీసీ బాలుర వసతి గృహాన్ని మరుగుదొడ్ల, మూత్రశాలలకు నీటి వసతి ఏర్పాటు చేయాల్సిన అధికార యంత్రాంగం అటువైపు దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మరోపక్షం రోజుల్లో పాఠశాలలు ప్రారంభం అవుతున్న తరుణంలో వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌళిక సదుపాయాల కల్పన కోసం దృష్టి సారించాల్సిన సంబంధిత అధికారులు హాస్టళ్ళ వైపు దృష్టి సారించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్ స్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్ధులకు మెరుగైన విద్యాబోధన అందించడంతో పాటు విద్యార్ధులకు అందుబాటులోనే వసతి సముదాయాన్ని కల్పించాలని కోట్లాది రూపాయలు వెచ్చించి నిధులను విడుదల చేస్తున్నా సంక్షేమ హాస్టల్స్‌లో మాత్రం శాశ్వతంగా సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడమే కాకుండా విద్యార్ధులను సమస్యలను ప్రతి ఏటా పట్టి పీడిస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం మేల్కొని వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రహరీ గోడలు లేక ఇబ్బందులకు గురవుతున్న వసతి గృహాలకు ఏ మేరకు నిధులు మంజూరు చేసి ప్రశాంత వాతావరణంలో విద్యార్ధులు వసతి పొందేందుకు ఏ మేరకు స్పందిస్తారో వేచి

గురుకులంలో పలు సమస్యలు నెలకొన్నాయి. 9,10 తరగతులలో డ్రా మెటీరియల్ కొరత, డ్రైనేజీ సమస్య, 125 విద్యార్ధులకే భవనం కెపాసిటీ ఉండగా గత ఏడాది 181 మంది విద్యార్ధినిలు ఉండడంతో ఇరుకు ఇరుకు గదుల్లో ఉండాల్సిన దుస్థితి ఉందని వార్డెన్ శివరాంజని తెలిపారు. హాస్టల్‌లో గత ఎంపీ రత్నభాయ్ నిధులతో సోలార్ ఏర్పాటు చేశారని, 8 యేండ్లు కావడంతో బ్యాట్రిలు చెడిపోయాయని కేవలం ప్యానెల్ మాత్రమే ఉన్నాయని బ్యాటరీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్వో ప్లాంట్, కంప్యూటర్ హాస్టల్లో మొత్తానికి సింగిల్ ఫేస్ కరెంటు ఉండడంతో ఇబ్బందిగా ఉందని, 3 ఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా గర్ల్స్ హాస్టల్, కస్తూరిభా సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

### రాజాపేటలో

మండలంలో మూడు హాస్టల్స్ ఉండగా గతంలోనే అవి మూతపడ్డాయి. విద్యార్ధుల సంఖ్య లేనందున ఈ పరిస్థితి నెలకొంది. పది సంవత్సరాల నుంచి హాస్టల్‌లో మూత పడి ఉండడంతో అధ్వానంగా తయారయ్యాయి. పశువుల కొట్టాలుగాను, తాగుబోతులకు అడ్డాగాను, ఆకతాయిలా కేంద్రంగా



















నిర్మించినప్పటికి దాని చుట్టూ ప్రహారీ గోడ లేకపోవడంతో విద్యార్ధుల భద్రత కోసం పరదాలు కట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ హాస్టల్ ఆవరణలో పిచ్చి చెట్లు మొలిచిపోయి క్రిమికీటకాలు సంచరించే ప్రమాదం నెలకొనడంతో ఈ హాస్టల్‌లో వసతి పొందే విద్యార్ధులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీయాల్సిన దుస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా బీబీ నగర్ మండలంలో అన్ని హాస్టల్స్ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయి. దీనికి తోడు రాజాపేట మండల కేంద్రంలో లక్షల రూపాయలతో నిర్మించిన వసతి గృహాలు విద్యార్ధులు లేకపోవడంతో మూతపడ్డాయి. లక్షల రూపాయలతో నిర్మించిన వసతి గృహాల భవనాలు మందుబాబులకు అడ్డాలుగా మారాయి. భువనగిరి మండల కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు విద్యార్ధుల సంఖ్యకు అనుగుణంగా లేకపోవడంతో విద్యార్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ వసతి గృహాన్ని చూసినా నీటి వసతి లేకపోవడం, విద్యుత్ సౌకర్యం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో అరకొర సౌకర్యాల నడుమ అద్దె భవనాల్లో విద్యార్ధులు గడిచిన విద్యాసంవత్సరంలో కాలం వెల్లదీసారు. కనీసం చూడాల్సిందే.

### యాదగిరిగుట్టలో ...

యాదగిరిగుట్ట మండల పరిధిలో రెండు హాస్టల్‌లు గలవు. ఒకటి ఎస్సీ బాలికల హాస్టల్, రెండవది బీసీ బాలురుల హాస్టల్‌లు ఉన్నాయి. రెండు హాస్టళ్ళను ప్రభుత్వ సొంత భవనాల్లోనే ఉన్నాయి. కాగా బాలికల హాస్టల్‌లో మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుత్ సౌకర్యం లాంటి వసతులు అన్ని సంపూర్ణంగా ఉన్నాయి. బాలరుల హాస్టల్‌లో కొన్ని సంవత్సరాలు నిరూపయోగంగా ఉండేది. ప్రీ మెట్రిక్‌గా ఉన్న హాస్టల్‌ను పోస్టుమెట్రిక్ చేసి ఈ మధ్యకాలంలో మరమ్మత్తులు చేపట్టి పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్ధులకు బీసీ హాస్టల్‌గా కొనసాగిస్తున్నారు. మరమ్మత్తులు అంతంత మాత్రంగా ఉన్నట్లుగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సోని తెలిపారు.

### -నారాయణపురంలో

మండలంలో ఎస్టీ, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్, కస్తూరిభా, మోడల్ హాస్టల్‌లు ఉన్నాయి. ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ ఒకటి అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. అన్ని ప్రభుత్వ హాస్టల్‌లో సౌకర్యంలు బాగానే ఉన్నప్పటికి కస్తూరిభా కొనసాగుతున్నాయి. పారుపల్లిలో ముందుబాటను ఏకంగా ఏ రైతు దున్నేసి పంటను పండించుకుంటున్నారు. హాస్టల్ గదిలలో పశువులను కట్టేసి పాకాగా మార్చుకున్నాడు. మరికొందరు పోకిరీలు మద్యం సేవించేందుకు, పేకాట ఆడుకునేందుకు స్థావరంగా ఏర్పాటు చేసుకున్నారు. రాజాపేట హాస్టల్ మూతపడి ఉండడంతో శిథిలావస్థకు చేరుకుని ఇబ్బందికరంగా మారింది. రఘునాధపురం హాస్టల్ పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. కేవలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల కొనసాగుతుండగా అందులో 620 మంది విద్యార్ధులు చదువుకుంటున్నారు. మూతపడ్డ మూడు హాస్టల్‌లను వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### బీ.బీ.నగర్‌లో

మండల కేంద్రంలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలు, షెడ్యూల్ కులాల బాలరుల వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం మొదటి నుంచి అద్దె భవనంలోనే కొనసాగుతున్నది.

# అంగన్వాడీల బలోపేతానికి కార్యాచరణ

మొదటి పేజీ తరువాయి

పోషకాహార లోపాన్ని ఎదుర్కొనేందుకు ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడీలను 1975లో భారత ప్రభుత్వం ప్రారంభించింది. నాటి నుండి గ్రామీణ ప్రాంతాల్లో సైతం అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయి. చిన్నారులకు, గర్భిణీలకు పోషక ఆహారాన్ని అందిస్తున్నారు. ఒక సాధారణ అంగన్వాడి కేంద్రం గ్రామంలో ఆరోగ్య సంరక్షణను అందిస్తుంది. ఇది భారతీయ ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థలో భాగం. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కార్యకలాపాలతో గర్భనిరోధక సలహాలు, పోషకాహార సరఫరా, విద్య, ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ కేంద్రాలతో పలు ప్రయోజనాలు కలుగుతున్నందున ప్రభుత్వము మరింత బలోపేతం చేసేందుకు 2024-25 విద్యా సంవత్సరంలో కార్యాచరణను ప్రారంభించేందుకు చరనయలు చేపట్టింది. మొదటి విడతగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 689 అంగన్వాడీ కేంద్రాలను ఉన్నతీకరణ చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. ఎన్నికల కోడ్ ముగియగానే అమలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు అధికారులు ప్రణాళికను సిద్ధం చేసి ఉంచారు. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించనున్నారు. ఉన్నతీకరణతో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య నేర్చుకోనున్నారు. పూర్వ ప్రాథమి విద్య పాఠశాలల్లో చిన్నారులకు అక్షరాలు, పదాలు నేర్చుకుంటారు. తద్వారా పాఠశాల స్థాయికి వెళ్ళగానే చతుర్విధ ప్రక్రియలను తేలికగా నేర్చుకుంటారు. కేంద్రాల ఉన్నతీకరణలో భాగంగా కొందరు శిక్షణ కూడా తీసుకున్నారు. ముందుగా శిక్షణ పొందిన వారు మిగిలిన వారికి శిక్షణ ద్వారా ఉన్నతీకరణకు సంబంధించిన సమాచారాన్ని వివరించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 ప్రాజెక్టుల పరిధిలో 1,209 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఉన్నతీకరణ కానున్నాయి. నల్లగొండ జిల్లాలో 9 ప్రాజెక్టుల పరిధిలో 2,093 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. మొదటి విడతగా 260 ఉనననతీకరణ కానున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగు ప్రాజెక్టుల పరిధిలో 901 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా మొదటి వడతగా 57 కేంద్రాలు ఉన్నతీకరణ కానున్నాయి. నల్లగొండ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో 85,788 మంది చిన్నారులు, యాదాద్రి భువనగిరి జిల్లా అంగన్వాడి కేంద్రాల్లో 34,777 మంది చిన్నారులు, సూర్యాపేట జిల్లా అంగన్వాడీ కేంద్రాల్లో 43,962 మంది చిన్నారులు ఉన్నారు. మొత్తం 18 ప్రాజెక్టుల పరిధిలో 4,203 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. మొదటి విడతగా వీటిల్లో 689 కేంద్రాలు ఉన్నతీకరణ జరగనున్నాయి. ఉన్నతీకరణ అనంతరం చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను నేర్పించి పాఠశాలకు సిద్ధం చేయనున్నారు. ప్రభుత్వం నుండి ఉనననతీకరణకు సంబంధించి ఆదేశాలు వచ్చిన నేపథనయంలో ఎన్నికల కోడ్ ముగియగానే అమలకు శ్రీకారం చుడతామని అధికారులు అంటున్నారు. ఈ లోపు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామని ఐసిడిఎస్ అధికారులు పేర్కొంటున్నారు. అంగన్వాడీ కేంద్రాలు ఉన్నతీకరణ జరిగిన తర్వాత పలు సౌకరానయలు కలుగుతాయి. కేంద్రాల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలు అమరుస్తారు. మరుగుదొడ్ల సౌకరనయం కల్పిస్తారు. అంగన్వాడి కేంద్రాలని గుర్తించేలా ఒకే విధమైన రంగులను పెయింట్ చేస్తారు. ఆటపాటలతో చదువు నేర్చుకునేలా వస్తువులను అందుబాటులో ఉంచుతారు. దీంతో తేలికగా చిన్నారులకు నేర్పిస్తారు. బొమ్మలు చూడగానే చిన్నారులకు నేర్పిస్తారు. బొమ్మలు చూడగానే చిన్నారులకు నేర్పిస్తారు. బొమ్మలు చూడగానే చిన్నారులకు విషయము వెంటనే అర్ధతమవుతుంది. గర్భిణీలు, బాలింతలకు సూచనలు ఇచ్చేలా వివరాలను తెలుపుతారు. ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేరిన చిన్నారులకు ఏకరూప దుస్తులు అందజేస్వారు. మూడు సంవత్సరాల నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలకు ఈ దుస్తులను అందజేస్తారు. క్రమక్రమంగా సౌకర్యాలను మరింత మెరుగుపరచనున్నారు. ఏదిఏమైనాప్పటికీ విడతల వారీగా అంగన్వాడీ కేంద్రాలను ఉన్నతీకరణకు ప్రభుత్వము కార్యాచరణను రూపొందించడంతో భవిష్యత్తులో కేంద్రాలకు మహర్ధశ కలగనుంది.

# ఎర్రజెండానే కార్మికులకు అండ: సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు



***హాలియా, ప్రభాతవార్త, మే 30:***

ఎరుపులోనే మెరు ఉండి పోరాడే శక్తి ఉన్న గలది ఎర్రజెండాయని అదే కార్మికులకు అండ అని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు అన్నారు. గురువారం హాలియాలో సీఐటీయు 54వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాలను ఎగురవేసి కేక్ కట్ చేసి కార్మికులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పుట్టినవువంటి సీఐటీయు ఏఒక్క కార్మికుని ఎలాంటి బాధ కలిగిన అకార్మికుని సమస్య పరిష్కారం అయ్యేంత వరకు నికరంగా నిలబడి పోరాడే సత్తా సామర్ధ్యం ఉన్నటువంటి యూనియన్ సీఐటీయు అని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల సంఘాలన్నీ పెట్టుకునే అటువంటి హక్కులు లేకుండా చేస్తున్నదని, 8గంటల పనిదినాన్ని సాధించుకున్న కార్మికులకు 12 గంటల పనివిధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని అరోపించారు. భవిష్యత్‌లో కార్మికుల హక్కుల కోసం పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్.కె. సయ్యద్ హుస్సేన్, నాయకులు సుబ్బు, జానీమియా, అన్నెపాక శ్రీను, తోటిపల్లి వెంకటయ్య, అనుముల అంజి, లింగయ్య, శంకర్, అంజనేయులు, ఈదయ్య, సైదమ్మ, రజిత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో వ్యక్తికి తీవ్ర గాయాలు

***గుర్రంపోడ్, మే 30, ప్రభాతవార్త:***



గుర్రంపోడ్ మండల పరిధిలో గల మునింఖానిగూడెం గ్రామంలో గురువారం ఉదయం టేకులపల్లి శ్రీను వ్యక్తి ట్రాన్స్ఫారం ఫీజు పోవడంతో అందుబాటులో ఉన్నటువంటి అదే గ్రామానికి చెందిన కరెంటు బిల్లులు కొట్టేటటువంటి అంజికి ఫోన్ చేసి ఎల్‌సి ఇవ్వాలని కోరారు. అంజి పాల్వాయి గ్రామంలో ఉన్నటువంటి సబ్‌స్టేషన్‌కి ఫోన్ చేసి ఎల్‌సి తీసుకొని ట్రాన్స్‌ఫారం ఫీజులు వేసుకోమని చెప్పడంతో శ్రీను అదే నమ్మకంతో ఫీజుల మరమ్మతు చేస్తున్నప్పుడు అకస్మాత్తుగా కరెంటు రావడంతో ఒకేసారి విద్యుత్ షాక్ కొట్టడంతో ఒకేసారి కింద పడిపోయాడు. అదృష్టవశాత్తు గాయాలతో బయటపడ్డాడు. అక్కడ నుండి దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్ళినారు. కానీ అక్కడ ఉన్నటువంటి డాక్టర్లు హైదరాబాదుకు తీసుకెళ్ళాలని కోరడంతో హైదరాబాద్ అస్పత్రికి తీసుకువెళ్ళడం జరిగింది. శ్రీనుకు ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు కలరు. ఇలా అవగాహన లేకుండా ఎల్‌సిలు ఇవ్వడం మరియు తీసుకోవడం వల్ల ఇలాంటి అనర్థాలు జరుగుతున్నాయని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

***కట్టంగూర్, మే 30,ప్రభాతవార్త***



రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ ఎస్ఐ నన్నెపంగ శ్రీను వెల్లడించిన వివరాల ప్రకారం గురువారం రోజున రాత్రి 00.30 గంటలకు పామనుగుండ్ల గ్రామం శివారులోని హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్ళు జాతీయరహదారి-65 రోడ్డు పైన ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి , దాదాపు వయస్సు 35-40 సంవత్సరాలు కలిగిన బ్లూ జీన్స్ ఫుల్ అండ్ షర్టు కాఫీ కలర్ గలది. దీనిపైన తెల్లని డబ్బాలు గీతాలు ఉన్నవని, రోడ్ల వెంట మతిస్థిమితం లేక తిరుగుచు వెళ్ళుచుండగా ఏదో గుర్తుతెలియని వాహనం డ్రైవర్ మతస్థిమితం లేని మగ వ్యక్తిగా అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంలో మృతుడికి తలకు,చేతులకు కాళ్లకు నడుములకు,బలమైన రక్త గాయాలై శవం నుజ్జునుజ్జు అయింది. ఈమేరకు పాములగుండ్ల పంచాయతీ కార్యదర్శి తెలుసూరు జయసుధ వయసు 41సంవత్సరాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కట్టంగూర్ ఎస్ఐ ఎన్.శ్రీను కేసు నమోదు పరిచి దర్యాప్తు చేస్తున్నారు. గుర్తుతెలియని మగ వ్యక్తి శవము నకరికల్లు ప్రభుత్వ ఆసుపత్రి మార్చి రూమ్‌లో భద్రపరచడం జరిగిందని, ఎవరైనా గుర్తుపట్టినచో ఎస్ఐని సంప్రదించాలన్నారు.

## కారును ఢీ కొట్టిన కంటైనర్

-తప్పిన ప్రమాదం

***భువనగిరి రూరల్,ప్రభాతవార్త:***



మండల పరిధిలోని అనంతారం బ్రిడ్జిపై అతివేగంగా వచ్చిన కంటైనర్ ముందు వెళుతున్న కారును ఢీ కొట్టడంతో పల్టీ కొట్టిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని నారాయణగూడకు చెందిన పడాల అక్షిత్ తన స్నేహితులతో కలిసి యాదగిరిగుట్టకు కారులో వెళ్తుండగా మార్గమధ్యంలో అనంతారం ఫ్లైఓవర్‌పై కంటైనర్ వెనకవైపు నుంచి అతివేగంగా వచ్చి కారును ఢీకొట్టడంతో కారు తిరగబడింది. కారు పూర్తిగా డామేజ్ కాగా, కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు గమనించి వెంటనే కారు నుంచి బయటకు తీశారు. ప్రమాదానికి కారణమైన కంటైనర్ ఆర్‌జే11క్యూసీ2621 డ్రైవర్‌పై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## మిర్యాలగూడలో దారుణం.. రైలుకిందపడి ప్రేమ జంట అత్మహత్య

***మిర్యాలగూడ, మే 30 ప్రభాతవార్త***







నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో దారుణం చోటు చేసుకుంది. మిర్యాలగూడ మండల పరిధిలోని ఐలాపురం రైల్వే ట్రాక్‌పైగురువారం ఓ ప్రేమ జంట గూడ్స్ రైలు కిందపడి అత్మహత్య చేసుకున్నారు. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని దుర్గానగర్‌కు చెందిన అర్.ధనలక్ష్మి(22), దేవీప్రసాద్(19)లు కొన్ని రోజులుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తుండడంతో భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. మూడు రోజులక్రితం భర్తతో గొడవపడిన ధనలక్ష్మి వెంకటాద్రిపాలెంలోని పుట్టింటికి వెళ్లింది. బుధవారం ఇద్దరూ ఊరు విడిచి వెళ్లగా, ధనలక్ష్మికనపడడం లేదని భర్త రవికాంత్ మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గురువారం ప్రేమికులిద్దరూ అత్మహత్య చేసుకోవడంతోఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మృతురాలికి భార్గవ్(4), భవాని(3) ఇద్దరు సంతానం ఉన్నారు. మృతదేహాలను పోస్టమార్టం కోసం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించినట్లు రైల్వే ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు మృతి చెందడంతో అయా కుటుంబ సభ్యులతో ఏరియా అసుపత్రిలో రోధనలు మిన్నంటాయి. దీంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

***చింతపల్లి,30మే,ప్రభాతవార్త:***



చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో హైవే రోడ్డు వెంట గుర్తు తెలియని మృత దేహం లభ్యమైనట్లు ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో నాగార్జున సాగర్-హైద్రాబాద్ హైవే రోడ్డు సమీపంలో గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి వయస్సు సుమారు 45-50 సంవత్సరాల మద్య గల వ్యక్తిగా గుర్తించారు.గత నెల రోజులుగా భిక్షాటన చేస్తూ అనారోగ్యంతో మరణించినట్లు తెలిపారు.మరణించిన వ్యక్తి యొక్క కుడి చేతికి ఆరు వేళ్ల ఉన్నాయని తెలిపారు. మృతుని ఆచూకి తెలిసినవారు 8712670230, 8712670156 నెంబర్లను సంప్రదించాలని కోరారు.పోలేపల్లి రాంనగర్ గ్రామపంచాయతీ కారోబార్ మాడుగుల సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాపునత చేస్తున్నట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు.

## కారు బోల్తా తృటీలో తప్పిన ప్రమాదం

***హాలియా, ప్రభాతవార్త, మే 30:***



కారు అదుపు తప్పి బోల్తా పడి తృటిలో ప్రమాదం తప్పిన సంఘటన అనుముల మండలం వెంకటాపురం సమీపంలో గురువారం చోటు చేసుకుంది. భూదాన్‌పోచంపల్లి నుండి ఇబ్రహీంపేట గ్రామానికి వస్తున్న మహంకాళి హరినాథ్, గట్టు మాధురి, మహంకాళి విమలమ్మ, హరిప్రియ, వైష్ణవిలకు స్వల్పగాయాలు అయ్యాయి. వీరి మేనమామ ఈశ్వరయ్య, వీరి తల్లి గత సంవత్సరం క్రితం ఒకేరోజు మృతి చెందగా వారియొక్క సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తుండగా మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం ఒకే సారి మీదకు రావడంతో దాన్ని తప్పించే మార్గంలో అదుపు తప్పి కారు బోల్తా పడింది. దీంతో వెంటనే స్థానికులు స్పందించి గాయాలైన వారిని నల్లగొండ అస్పత్రికి తరలించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు.

## అత్తారింటి వేదింపులు తాళలేక యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య

***సంస్థాన్‌నారాయణపురం, మే 30 ప్రభాతవార్త***

పిల్లను ఇచ్చిన అత్తా, మామ, వారి తాలూకా బంధువుల వేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి జనగాం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగాంకు చెందిన ఓర్సు విజేందర్(36) గత మూడు నెలలుగా అనారోగ్యంతో బాదపడుతుండగా, ఈ నెల 21న తన భార్య తరపున బంధువులు తీర్థ యాత్రల నిమిత్తం శ్రీశైలం, తిరుపతి తదితర పుణ్యక్షేత్రాలకు వెళ్తామని చెప్పి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ నెల 27న మృతుడు విజేందర్ నేను ఎక్కువగా తిరుగలేనని, ఇంటికి వెళ్తానని వారికి చెప్పినప్పటికీ మృతుని భార్య తరపున బంధువులు అలా ఎలా వెళ్తావని కించ పర్చుతూ తనను కొట్టినట్లు కాళ్లు.. చేతులు కట్టేసి వారి వాహనంలో తీసుకెళ్లి 27 సాయంత్రం ఇంటి వద్ద వదిలేసి వెళ్లినట్లు తెలిపారు. ఇదేమిటని ప్రశ్నించిన విజేందర్ తల్లిదండ్రులు ముత్తయ్య, అంజమ్మలను భార్య తపరు బంధువులు ఇంటి మీదికి వచ్చి కొట్టి వెళ్లినట్లు తెలిపారు. వీటన్నింటిపై తీవ్ర మానస్థాపానికి లోనై ఈ నెల 29న సాయంత్రం తన భార్య బంధువులు తనను చింత్ర హింసలకు గురి చేశారని, మానసిక ఆవేధనకు గురై తన చావుకు భార్య తరపున బంధువులే కారమణంటూ సూసైడ్ నోటు వ్రాసి ఇంట్లో కిటికి ఉరేసుకున్నాడు. కొన ఊపిరితో ఉన్న విజేందర్‌ను తల్లిదండ్రులు చూసి ఆస్పత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుడు విజేందర్ తండ్రి ఓర్సు ముత్యాలు ఫిర్యాదు మేరకు ఎస్ఐ జగన్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నామన్నారు. విజేందర్ చావుకు కారణమైన అత్తింటి బంధువులను కఠినంగా విక్షించాలని మృతుడి కుటుంబ సభ్యులు కోరారు.

# సీఐటియు జెండా కార్మికులకు అండ

**కోదాడ ప్రభాతవార్త:**

కార్మికుల కోసం కార్మికుల హక్కుల కోసం నిరంతరం సిఐటియు పోరాటం చేస్తుందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు అన్నారు. పట్టణంలో గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఐటియు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు 54 సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో సిఐటియు కార్మికుల కోసం కర్షకుల కోసం రాజీలేని పోరాట నిర్వహిస్తుందని, లక్షలాదిమంది సంఘటిత అసంఘటితరంగ కార్మికుల ఉద్యోగ ఉపాధి కోసం కనీస వేతనాల కోసం పనిచేస్తుందని వారన్నారు. ఎంతోమంది అమరవీరుల ప్రాణల సాక్షిగా అనేక ప్రభుత్వాలపైన కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక చట్టాలను రద్దు చేసిందని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్మికుల కుటుంబాలను వీధిల పాలు చేసిందన్నారు. నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15వేలు వేస్తానని వాగ్దానం ఇచ్చి నేటికీ అమలు చేయలేకపోయిందని, ఇట్లాంటి ప్రభుత్వాలపైన కార్మికులు ఐక్య




ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రాష్ట్రంలో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలని వారన్నారు. కార్మికుల కోసం దేశవ్యాప్తంగా సిఐటియు కార్మిక ఉద్యమాలు నిర్వహిస్తుందని సిఐటియు జెండా కార్మికులకు అండా అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం లింగయ్య, గడ్డమీద శ్రీను, వెంకన్న, సైదులు, లింగమూర్తి, ప్రసాదు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలి

**నడిగూడెం,మే30,ప్రభాతవార్త :**



నడిగూడెం ఆసుపత్రిలో వసతులు మెరుగుపరిచి సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కోటాచలం అన్నారు. స్థానిక ఆసుపత్రిలో గురువారం సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి ద్వారా అందుతున్న ఆరోగ్య సేవలు, వసతులు, సిబ్బంది పనితీరుపై సమీక్ష చేశారు. ఆసుపత్రిలో గర్భిణీలకు కావాల్సిన సేవలు అందించి ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. ఆసుపత్రిలో రక్తపరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్ టెక్నిషియన్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ డా.విద్యాసాగర్ మాట్లాడుతూ .. ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మాసిస్టు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటి నుంచి ప్రతి నెల ప్రజారోగ్య అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి డా.చంద్రశేఖర్, జిల్లా మీడియా అధికారి అంజయ్యగౌడ్, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీపై జీలుగా పచ్చిరొట్ట విత్తనాలు



**కోదాడ ప్రభాతవార్త:**

రైతులకు అందుబాటులో సబ్సిడీపై జీలుగ పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు మార్తి రాజగోపాల్ రావు తెలిపారు. గురువారం పట్టణంలోని పిఏసిఎస్ కార్యాయలంలో రైతులకు ఆయన సబ్సిడీపై విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వానాకాలం సీజన్‌కి రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు కోదాడ, కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలలో అందుబాటలో ఉన్నాయన్నారు. కావున జీలుగు విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్, ఆధార్ కార్డు జిరాక్సుతో ఏఈఓను సంప్రదించి పర్మిట్ స్లిప్ తీసుకొని సొసైటీలో విత్తనాలు తీసుకోవాలని ఆయన సూచించారు. 30 కేజీల బస్తా పూర్తి ధర 2790 అని, ప్రభుత్వ సబ్సిడీ 1674లు పోను రైతు చెల్లించాల్సిన ధర రూ.1116 అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ అధికారి పాలెం రజనీ, సొసైటీ సీఈఓలు వెంకటేశ్వర్లు, జాని మియా, రైతులు బొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు విత్తనాలు పంపిణీ

**నడిగూడెం,మే30,ప్రభాతవార్త :**

జిల్లాలో జీలుగు, పత్తి విత్తనాలు పంపిణీకి అధికారులు చర్యలు చేపట్టారు. వానాకాలం సీజన్ ప్రారంభం కానున్నందున వ్యవసాయ శాఖ అది .కారులు ఆయా మండల కేంద్రాల్లో జీలుగు విత్తనాలను అంద జేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 1,150 క్వింటాల జీలుగు విత్తనాలను ఆయా మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. 39 కేంద్రాల ద్వారా జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నారు. అవసరం అనుకున్న మండలానికి అదనంగా కూడా జీలుగు విత్తనాలను కేటాయించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 40వేలు పత్తివిత్తనాలకు సంబంధించిన ప్యాకెట్లు వివిధ మండలాల డీలర్ల వద్ద అందుబాటులో ఉంచారు. రైతుల అవసరాలకు మేరకు పత్తి విత్తనాలను సరఫరా చేస్తున్నారు. పత్తి విత్తనాల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు హామీ ఇచ్చారు. విత్తనాలు అందుబాటులో లేకపోతే మండల వ్యవసాయ శాఖాధికారి, జిల్లా వ్యవసాయ శాఖాధికారిని సంప్రదించాలని జిల్లా ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

# పెన్షనర్స్ భవన్‌లో సామూహిక జన్మదిన వేడుకలు

**కోదాడ ప్రభాతవార్త:**

విశ్రాంత ఉద్యోగులు ఇంటి వద్ద ఉండి ఒంటరిగా గడప వద్దని సంఘ కార్యాలయంలో సభ్యులందరితో ఆనందంగా ఆట, పాటలతో గడపాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని సంఘ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మే నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ముందుగా అందరితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒంటరిగా బాధపడుతూ దిగాలుగా ఉంటే అనేక వ్యాధులు చుట్టుముట్టి వృద్ధాప్యంలో వేధిస్తాయని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంఘ



కార్యాలయానికి వచ్చి ఇక్కడ జరిగే సంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటపాటలల్లో పాల్గొనడం వలనల బాధలన్నీ మరిచిపోయి తోటి వారితో సంతోషంగా ఉంటే వ్యాధులు దరి చేరకుండా ఆయుష్షు మరింత పెరుగుతుందన్నారు. అనంతరం చైర్ పర్సన్ సామినేని ప్రమీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య, బొల్లు రాంబాబు, వెంకటేశ్వరరావు, పొట్ట జగన్మోహన్ రావు, గడ్డం లక్ష్మీనరసయ్య, విద్యాసాగర్, అమృతా రెడ్డి, ఖలీల్ అహ్మద్, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ పక్షపాతి కార్మిక వర్గ రధసారధి సీఐటియు

**మునగాల ప్రభాతవార్త:**

మునగాల మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ 55వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరిస్తూ ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాటా ్లడుతూ.. కార్మికుల హక్కుల కొరకు నిరంతరం పోరాటాలు చేస్తూ, వారి సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తున్న సంఘం సిఐటియు అని ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేట్ విధానాలకు



వ్యతిరేకంగా లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికులకు నష్టం చచేసే విధానాలు అమలు చేయొద్దని కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సంఘం సిఐటియు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మిక నాయకులు హామాలీ యూనియన్ జిల్లా నాయకులు మైసయ్య గౌడ్, జానయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగేంద్రబాబు, నాగరాజు, కోల ఆంజనేయులు, గ్రామపంచాయతీ, జిల్లా ఉపాధ్యక్షులు బండారు గురవమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# యువకులకు క్రికెట్ కిట్టును అందజేసిన యూత్ అధ్యక్షుడు

**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని యువకులకు క్రికెట్ కిట్టును మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శక్తి సామర్థ్యం పెంపొందించడంతో పాటు ఎల్లప్పుడూ నూతన ఉత్తేజాన్ని అందజేత్తాయని ఆరోగ్యంగా ఉండడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిట్ట రాజు, బానోతు రాజు, గుండెబోయిన రాజు, మల్లెబోయిన కుమార్, బానోతు నరేందర్, బానోతు రవీందర్, బానోతు మైపాల్, భూక్య శ్రీను, తునికి మధుకర్, గుండెబోయిన మహేష్, వల్లపు వేణు, రాసాల శేఖర్, కసిరబోయిన మల్లేష్, పల్లపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలల్లో పనుల పూర్తికి చర్యలు

**నడిగూడెం,మే30,ప్రభాతవార్త :** జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను జూన్ 5 లోపు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్‌కుమార్ సుల్తానియా ఆదేశాల మేరకు పనులు వేగవంతం అయ్యాయి. జిల్లాలో 536 అమ్మ ఆదర్శ పాఠశాలలు ఉండగా 191 పాఠశాలల్లో పనులు పూర్తి గావించారు. మిగిలిన పనులను జూన్ 5 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో 53,458 ఏకరూప దుస్తులు కుట్టాల్సి ఉండగా ఇప్పటికి 31,138 జతలు సిద్ధం చేసి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. మిగిలిన దుస్తులు కూడా జూన్ 12 నాటికి పాఠశాలలకు చేర్చేలా చర్యలు తీసుకుంటున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. పాఠ్య పుస్తకాలను కూడా విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు సిద్ధం చేశారు. జూన్ 12న పాఠశాలలను పునఃప్రారంభించగానే పుస్తకాలను పంపిణీ చేయనున్నారు.

# గ్రామాలలో బాల్య వివాహాలు, శిశు విక్రయాల నిర్మూలనకు కృషి చేయాలి

: కంకణాల ప్రవీణారెడ్డి

*నల్లగొండ అర్బన్, మే 30, ప్రభాతవార్త :*





గ్రామాలలో బాల్యవివాహాలు, శిశు విక్రమాల నిర్మూలనకు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు చొరవ చూపాలని ఐదవ స్థాయి సంఘం చైర్మన్ కంకణాల ప్రవీణా రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని జడ్పీ సమావేశ మందిరంలో 5వ స్థాయి మహిళా సంక్షేమ సంఘం స్థాయి సమావేశం చైర్మన్ కంకణాల ప్రవీణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ గర్భిణీ స్త్రీలకు, నవజాత శిశువులకు, బాలింతలకు నాణ్యతతో కూడిన పౌష్టికారాన్ని అందించుటకు అధికారులు చొరవ చూపాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన కోడిగుడ్లను సరఫరా చేయాలని కోరారు. బరువు తక్కువతో జన్మించిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అంగన్వాడి సెంటర్లలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై గ్రామాలలో గర్భిణీలకు పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. మండలాలలో ఐసిడిఎస్ పరిధిలో నిర్వహించే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. సఖి కేంద్రాలలోకి వచ్చే బాధితులకు కేంద్ర నిర్వాహకులు కౌన్సిలింగ్‌లను ఇచ్చి వారిని సన్మార్గంలో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఐసిడిఎస్ అధికారుల కృషిని కొనియాడారు. శ్రీ, శిశు సంక్షేమశాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలో లబ్దిదారుల గణాంకాలు వాస్తవ రూపంలో అమలు జరగాలన్నారు. శిశువుకు నాణ్యమైన విద్యను అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎన్ ప్రేమ్ కరణ్ రెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఐసిడిఎస్ అధికారులు, పాల్గొన్నారు.

# మండుటెండలో ప్రయాణికుల అగచాట్లు

చెట్లను నకిరిన గుర్తు తెలియని వ్యక్తులు

*కట్టంగూర్, మే 30,ప్రభాతవార్త*






కట్టంగూరు మండల కేంద్రంలోని పశువుల సంతవద్ద ఉన్న బస్‌స్టాప్‌లో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు మండుటెండలో బస్సుల కోసం ఎదురుచూసే దుస్థితి నెలకుంది. ఏళ్ల గడుస్తున్న పాలకులు ఎవరు పట్టించుకోకపోవడంతో ఎండలో ఎండుతూ,వానలో తడుస్తూ నల్లగొండ,హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లే వందలాది మంది ప్రయాణికులు నిత్యం అగచాట్లు పడుతున్నారు. హరితహారంలో భాగంగా రోడ్డు పక్కన నాటిన మొక్కలు ఏపుగా పెరిగి ప్రయాణికులకు వేసవికాలంలో నీడనిస్తున్నాయి. ఈమండు టెండల్లో చెట్టు నీడ ప్రయాణికులకు బస్సుషెల్టర్‌గా మారి సేదతీరుస్తుంది. అయితే గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఉన్న వృక్షాలను కొమ్ములతో సహా పూర్తిగా నరికి వేయడంతో బస్టాప్ వద్ద నీడ కరువై ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. ఈరోజు బస్సుల కోసం అక్కడికి వెళ్లిన ప్రయాణికులు ఉన్న చెట్లను కూడా నరికి వేసిన వారికి శాపనార్థాలు పెడుతున్నారు. .ప్రభుత్వం హరితహారం కింద మొక్కలు నాటి సంరక్షిస్తుండగా ఏపుగా పెరిగిన చెట్లను నరికిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏళ్లు గడుస్తున్న పాలకులు మారిన బస్ షెల్టర్ నిర్మించకపోవడం పాలకుల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. పాలకులు విస్మరించినందున కనీసం స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి బస్సు షెల్టర్ నిర్మించి తమ ఇక్కట్లను తొలగించాలని కోరుతున్నారు. ఈమేరకు తొలగించిన చెట్లను కట్టంగూర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి,ప్రముఖ సంఘ సేవకులు యర్కల సత్తయ్య, స్థానికులు బొడ్డుపల్లి సత్యనారాయణ, కొల్లు వీరేశం, యర్కల మల్లేష్‌గౌడ్, మాదగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**నిందితులను కఠినంగా శిక్షించాలి : ఐతగోని సైదులుగౌడ్**



మండలకేంద్రంలో హరితహారంలో నాటిన మొక్కలు నేడు పెద్దవి అయి నిల్వ నీడలేకుండా ఉన్న ప్రయాణికులకు నీడను అందజేస్తున్న చెట్లను తొలగించడం దుర్మార్గమని మండల కేంద్రానికి చెందిన ఐతగోని సైదులు గౌడ్ పేర్కొన్నారు. నిందితులను గుర్తించి తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పంచాయతీ, పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

**నిందితులను గుర్తించాలంటూ కార్యదర్శి అశోక్ ఫిర్యాదు**



కాగా మండలకేంద్రంలో హైవైపైవున్న చెట్లను తొలగించి నిల్వనీడ లేకుండా చేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కట్టంగూర్ పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు గురువారం ఆయన కట్టంగూర్ ఎస్ఐకి ఫిర్యాదును అందజేశారు.

## నల్లగొండ వార్త

# నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి

*డిండి, మే 30,ప్రభాతవార్త*



రైతులు నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారి సాయితేజ తెలిపారు. మండలపరిధిలోని ఎర్రారం గ్రామంలోని రైతులు వానకాలం విత్తనం కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశం పైన ఆ గ్రామంలోని రైతులకు సీజన్లో నకిలీ విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, లూజు విత్తనాలు ఎక్కడ కొనుగోలు చేయకూడదని, డీలర్ వద్ద కొనుగోలు చేసిన విత్తనాలకు గ్రేడ్ రకం విత్తనం రకం బ్యాచ్ నెంబరు లాట్ నెంబరు వాటి ఖరీదు వీటన్నింటినీ రసీదులో చేర్పించి రసీదు విధిగా తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు రైతు వద్దనే ఉంచుకోవాలని సూచించారు.

# నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్

*డిండి, మే 30,ప్రభాతవార్త*

మండలంలో నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే దుకాణదారులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని శాంతిగూడెం, కందుకూరు గ్రామాలలో ఉన్న విత్తనాలు విక్రయించేందుకు ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాలను ఆయన పరిశీలించారు. ఎరువుల దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి విక్రయించిన విత్తనాల వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు ఎమ్మార్పీ.ధర కంటే ఎక్కువ మొత్తానికి విత్తనాలను విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే దుకాణాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విత్తనాలు ఎరువులు విక్రయించే దుకాణదారులు రోజు వారి క్రయ విక్రయాలను స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేసి బోర్డులో పొందుపరచవలెనని సూచించారు.

# ఎరువుల యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

*హాలియా, ప్రభాతవార్త, మే 30:*



హాలియాలోని ఎరువుల దుకాణాల యజమానులు విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అనుముల మండల వ్యవసాయాధికారి సరిత అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీలోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఖమట్లాడుతూ నాణ్యత పరిణామాలు, ధరల విషయంలో అక్రమాలకు పాల్పడితే దుకాణాల్లో అనుమతి రద్దు చేస్తామన్నారు. కొనుగోలుదారులకు రసీద్‌లను ఇవ్వాలని, కల్తీ విత్తనాలు ఎవరైనా విక్రయించినట్లైతే వారిపై తగిన చర్యలు తీసుకుంటామిన హెచ్చరించారు. అమె వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పత్తి విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

*హాలియా, ప్రభాతవార్త, మే 30:*



పత్తి విత్తనాలు కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అనుముల మండల వ్యవసాయాధికారి సరిత గురువారం అనుముల మండలంలోని పాలెం, యాచారం, తిమ్మాపురం, మారేపల్లి, ఇబ్రహీంపేట, పేరూరు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పత్తి విత్తనాలను అదీకృత డీలర్స్ దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లు తీసుకొని బిల్లును ప్యాకేట్ కవర్‌ను పంట పూర్తి అయ్యేంత వరకు రైతు దగ్గర భద్రపరుచుకోవాలని తెలియజేశారు. మంచి పదును ఉన్నప్పుడుమాత్రమే గింజలను విత్తాలని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదలకు 6వ నెల నిత్యావసర సరకుల పంపిణి

...నిరుపేదల మధ్య కూతురు పుట్టిన రోజు వేడుకలు

...గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు

చండూరు,30మే,(ప్రభాతవార్త):

రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 20 మంది నిరుపేదలకు ఒక్కరికీ వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణి చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి 1వ తేదీన ప్రారంభించిన నిరుపేదలకు నిత్యావసర సరకుల పంపిణి కార్యక్రమం గురువారం తన కూతురు కోడి శృతి పుట్టినరోజు సందర్భంగా స్థానిక గాంధీజీ విద్యా సంస్థల యందు 6వ నెల నిత్యావసర సరకులను పంపిణి చేశారు నిరుపేదల సమక్షంలో కేక్ కట్ చేసి కూతుళ్లతో సరుకులను అందజేశారు..అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేశారు.ప్రతి నెల నిత్యావసర సరకులను అందించడమేకాకుండా తమ మధ్య తన కూతురి పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందని నిరుపేద మహిళలు వారి మంచితనాన్ని కొనియాడుతూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు



మాట్లాడుతూ జీవితంలో మా కుటుంబం సంపాదించిన సంపాదనలో కొంత శాతం నిరుపేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో కుటుంబ సభ్యులతో తీసుకున్న నిర్ణయమని, భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు మా ఫౌండేషన్ తీసుకు వస్తుందని తెలిపారు.నిరుపేదలకు చేసే సేవ భగవంతునికి చేసినట్లేనని ,నిరంతరం తమ కుటుంబం పేదలకు సేవ చేస్తూనే ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్, గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, సభ్యులు రావిరాల గణేష్,రమేష్, కోడి ప్రీతి, ఇరిగి వెంకటేశం, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఏలె చంద్రశేఖర్, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి,తదితరులు పాల్గొన్నారు.

# పత్తి విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి

..వ్యవసాయ విస్తరణ అధికారులు



**చింతపల్లి,30మే,ప్రభాతవార్త:** రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు సూచించారు. చింతపల్లి మండల వ్యవసాయ అధికారిణి పి.శ్రావణ కుమారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని హోమంతా లపల్లి , ధైర్యపురి తండా,దిన్నతండా, కుర్మేడు, వర్కాల గ్రామాలలో గురువారం పత్తి విత్తనాలు కొనుగోలుపై వ్యవసాయ విస్తరణ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని,నకిలీ విత్తనాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.విత్తనాలు కొనుగోలు చేశాక బిల్లు తప్పకుండా తీసుకోవాలని రైతులకు సూచించారు.రైతులు విధిగా సర్వే నెంబర్‌వారిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులు విత్తన కొనుగోలులో సలహాల కోసం హెల్ప్‌లైన్ నెంబర్‌ను(7288800023) సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా క్లస్టర్ల ఏఈవోలు అరుణ, నర్సింహ,మధు,మాధురి,మౌనిక,రైతులు పాల్గొన్నారు.

# శివన్నగూడ ప్రాజెక్టు పనులు అడ్డగించిన

..నర్సిరెడ్డి గూడెం ముంపు బాధితులు

..పూర్తిస్థాయిలో ఆర్అండ్ ఆర్ పునరావాసం కల్పించాలి

..ప్రాజెక్టులో ముంపు గ్రామస్తుల డ్రైవర్లకు సరైన గౌరవం లేదు

మర్రిగూడ,30మే,(ప్రభాతవార్త):



డిండి ఎత్తిపోతలలో భాగంగా నిర్మిస్తున్న శివన్నగూడెం(వర్లగూడెం) రిజర్వాయర్ పనులను నర్సిరెడ్డి గూడెం ముంపు గ్రామస్తులు గురువారం అడ్డుకున్నారు.తమకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం, ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టులోడ్రైవింగ్ చేసే డ్రైవర్లకు సరైన గౌరవం ఇవ్వడం లేదని పలువురు ముంపు గ్రామ డ్రైవర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాజెక్టు నిర్మాణం పనుల్లో డ్రైవింగ్ ,సూపర్వైజర్ ఖాళీగా ఉన్న ముంపు గ్రామస్తులన్న సాకుతో తీసుకోవడం లేదని పలువురు ముంపు గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకునన స్థానిక పోలీసులు నర్సిరెడ్డి గూడెం ముంపు గ్రామస్తులు ప్రాజెక్టు వాహనాలను అడ్డుకున్న ప్రాంతానికి వెళ్లి వారితో మాట్లాడి నచ్చజెప్పి ,ముంపు గ్రామస్తులను ప్రాజెక్ట్ ఆఫీస్ వద్దకు తీసుకెళ్లి సంబంధిత ప్రాజెక్టు అధికారులతో మాట్లాడించి పూర్తి స్థాయిలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించేవిధంగా ఉన్నతాధికారులతో మాట్లాడి రావాల్సినవి అన్ని వచ్చేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ముంపు గ్రామస్తుల డ్రైవర్లు, సూపర్వైజర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని సంబంధిత అధికారులు హామీ ఇవ్వడంతో శాంతించారు.

# పచ్చిరొట్టె ఎరువుల విత్తనాల పంపిణి

చండూరు,30మే,(ప్రభాతవార్త):



ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందజేస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. గురువారం మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు డి.ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారిణి రేవతి ఆధ్వర్యంలో ఆగ్రో రైతు సేవా కేంద్రం చండూరుకు వచ్చిన పచ్చిరొట్టె ఎరువుల విత్తనాలను రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ ఈ వానాకాలం సీజన్‌కి మునుగోడు వ్యవసాయ డివిజన్ పరిధిలో పచ్చిరొట్టె ఎరువులు అయిన జీలుగ మొదట దఫాలో మునుగోడు మండలానికి 30 క్వింటాళ్లు, చండూరుకు 40 క్వింటాళ్లు,నాంపల్లికి 18 క్వింటాళ్లు ,రెండవ దఫాలో జీలుగ మునుగోడు మండలానికి 20 క్వింటాళ్లు,చండూరుకు 10 క్వింటాళ్లు వచ్చాయన్నారు. కావాల్సిన రైతులు భూమి పాస్ పుస్తకం,ఆధార్ కార్డు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఇచ్చి సబ్సిడీ విత్తనాలు పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎవో టెక్నికల్ మల్లేష్, ఏఈవో నాగార్జున ,రైతులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో ఎల్లమ్మ గుడి పున నిర్మాణం

**సంస్థాన్‌నారాయణపురం, మే 30 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని ప్రాచీన శివాలయ ఆవరణలోని ఎల్లమ్మ గుడి పున నిర్మాణంలో భాగంగా గురువారం స్లాబ్ పోశారు. దాతల సహకారంతో ఆలయ పున నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు జగన్నెల్లి భాస్కర్‌గుప్తా, ఉప్పునూతల రాములు, మంచాల లింగస్వామి, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జంగయ్య, అంజయ్య తదితరులున్నారు.

# మానవత్వం చాటుకున్న పంచాయతీ కార్యదర్శి

చింతపల్లి,30మే,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలం హోమంతాల పల్లి గ్రామ పంచా యతీలో పని చేసే ముదిగొండ జంగమ్మ గత 3 సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో స్వీపర్‌గా పని చేస్తున్నది.కాగా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ధనావత్ కవిత గురువారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతురాలి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.

# అంజనేయస్వామి వద్ద పూజలు నిర్వహించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

**హాలియా, ప్రభాతవార్త, మే 30ః**



అనుముల మండలం నాయుడు పాలెం గ్రామంలోని శ్రీ పబ్బతి అంజనేయస్వామి అలయం 14వ వార్షి కోత్సవం సందర్భంగా నిర్వ హించిన పూజా కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా అంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కిరణ్, మాజీ ఎంపీటీసీ సర్దార్, గౌతమ్, సక్రు, విశ్వేశ్వరరావు, రాజశేఖర్, మహేష్, శ్రీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతర కృషి : సిఐటియు

చౌటుప్పల్, మే 30 (ప్రభాతవార్త

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సిఐటియు నిరంతరం పాటుపడుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా అన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన గురువారం సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ మాట్లాడుతూ గత పదేళ్లగా కార్మికులు సాధించుకున్న చట్టాలకు తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ కార్మికుల హక్కులను హరించి వేసేందుకు కుట్రలు పన్నాయన్నారు. కార్మికులకు ఒక్క తాటిపైకి తీసుకువచ్చి రానున్న రోజుల్లో మరింత ఉద్యమాలను నిర్వహించేలా సంఘటితం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బత్తుల దాసు, గోశిక కరుణాకర్, బొడ్డు రాజు, జొన్నకంటి దేవయ్య, ఎండి.ఖయ్యూం, అంతటి అశోక్, ఎం.రమేష్, కార్తీక్, గువ్వల చంద్రయ్య, పల్లం ఉత్తరయ్య, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, పడమటి కృష్ణారెడ్డి, ఎండి.ఖాసీం, యాదయ్య, శ్రీశైలం, నరసింహ తదితరులున్నారు.



## గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

కేతేపల్లి, మే 30, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడివో శ్రీనివాస్‌కి ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలకు రోజుకి రూ.6వేలు వేతనం చెల్లించాలని మరియు ఉపాధి హామీ పథకంలో కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లను ఇతర ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని అన్నారు. రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అయిన టెంటు మెడికల్ కిట్టు మంచినీళ్లు ఏర్పాటు చేయాలని పని ప్రదేశంలో వడదెబ్బకుగాని ఇతర కారణాలతో కాని చనిపోతే రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియో ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చౌగోని నాగయ్య, మండల నాయకులు వంగూరి వెంకన్న, మండల కమిటి సభ్యులు పెరుక మల్లయ్య, వీరబోయిన సౌదయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## కేతేపల్లి మండల కేంద్రంలో సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం

కేతేపల్లి, మే 30, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల కేంద్రంలో సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు కేతేపల్లి మండల కమిటి కన్వీనర్ కామ్రేడ్ ఆదిమళ్ళ సుధీర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల ఐక్యత కోసం అనేక ఉద్యమాలు చేసి సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులను ఐక్యం చేసి కార్మికుల హక్కుల సాధించడంలో ముందువరుసలో ఉండి ఉద్యమాలు చేసిన ఏకైక సంఘం మన సిఐటియు సంఘం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కార్మికునికి సిఐటియు అండగా నిలిచి వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసి అనేక వేతన ఒప్పంద విజయాలను సాధించిన ఘనత ఈ సంఘానికి ఉన్నది అనేక మంది కార్మిక సంఘాల నాయకులు వీరమరణం పొందారు. సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని అనేక ఉద్యమాలు చేస్తున్న సంఘం మన సిఐటియు సంఘం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఆశీర్వాదం కోటయ్య, జానయ్య, జ్యోతి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల రూరల్, మే30, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని ఇద్దయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు నగదు అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ అధ్యక్షుడు చీమల వీరేశం, కార్యదర్శి చిర్రగోని శ్రీశైలం తదితరులు ఉన్నారు.



## మంత్రాల నేపంతో వృద్ధుడి దారుణహత్య

చిట్యాల రూరల్, మే 30, ప్రభాతవార్త:





మంత్రాల నెపంతో ఒక వృద్ధుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం జరిగింది. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన జువాజి సాయిలు (75) అనేవ్యక్తిని అదే గ్రామానికి చెందిన జువాజి శ్యామ్ (32) అనే వ్యక్తి గొడ్డలితో దారుణంగా నరికి చంపాడు. అనంతరం హత్య చేసిన వ్యక్తి చిట్యాల స్టేషన్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన జువాజి సాయిలు అనే వ్యక్తి భార్య, కుమారుడితో కలిసి వ్యవసాయ పనులు చేసుకునేవాడు. కాగా గురువారం మధ్యాహ్నం సమయంలో అదే గ్రామానికి చెందిన జువాజి శ్యామ్ అనే వ్యక్తి తాత వరుసయ్యే సాయిలు తమపై మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో వ్యవసాయ పొలం వద్ద సాయిలు ఒక్కడే ఉండటంతో శ్యామ్ గొడ్డలితో దాడిచేసి, తలను నరికి గుర్తుపట్టని విధంగా నుజ్జునుజ్జు చేసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని ఎవరికి కనిపించకుండా సమీపంలోని గడ్డివాములో దాచిపెట్టాడు. కొద్దిసేపటి తర్వాత హత్య చేసిన శ్యామ్ భయంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయాన్ని పోలీసులకు వివరించి లొంగిపోయారు. దీంతో సీఐ నాగరాజు, ఎస్ఐ సైదాబాబు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి, వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. తమ కుటుంబానికి మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో శ్యామ్ ఈ హత్య చేశాడని మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. మృతుడికి కుమారుడు జువాజి లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు. మృతుడు సాయిలుకు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## ఖాతాదారుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతర కృషి

: ది.పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్నాటి బాలసుబ్రమాణ్యం

చౌటుప్పల్, మే 30 ప్రభాతవార్త




ఖాతాదారుల సంక్షేమమే లక్ష్యంగా ది.పోచంపల్లి కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు పనిచేస్తుందని బ్యాంకు చైర్మన్ కర్నాటి బాలసుబ్రమాణ్యం అన్నారు. చౌటుప్పల్‌లోని ది.పోచంపల్లి కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు 14వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సిఇఓ సీత శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ఖాతాదారుల సహకారంతో బ్యాంకు అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. మరింత సహకారాన్ని సద్వి నియోగం చేసుకుంటూ ముందుకు సాగడం జరుగుతుందన్నారు. త్వరలో మరో 5 బ్రాంచీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ కడవేరు రాజు, బ్యాంకు ఎకౌంటెంట్ ఆకుల సాయి, సిబ్బంది తదితరులున్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

సంస్థాన్‌నారాయణపురం, మే 30 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురంలోని ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో 2024-2025 విద్యా సం.రానికి గాను జూనియర్ ఎంపిటిసి, బైపీసి గ్రూపుల్లో చేరగోరు ఆకస్తి గల ఎస్టీ విద్యార్థులు మిగిలిన సీట్ల భర్తీ కోసం జూన్ 1వ తేదీన ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఉదయం 10 గంటలకు జూనియర్ కళాశాల వద్దకు రావాలని ప్రిన్సిపల్ ఎ.వెంకటనారాయణ తెలిపారు. పూర్తి వివరాల కోసం 8185973016కు సంప్రదించాలని ఆయన సూచించారు.




## ఆయిల్‌ఫాం సాగులో పూతతీయడంపై అవగాహన

రామన్నపేట, మే30 ప్రభాతవార్త



ఆయిల్‌ఫాం తోటల సాగులో ఆబ్లీషన్(పూలగుత్తులు తీసే విధానం)పై ఉద్యానవన, తెలంగాణ ఆయిల్ ఫెయిడ్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిపురం గ్రామంలోని రైతు మేక అశోక్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఆయిల్‌ఫెయిడ్ జిల్లా మేనేజరు యం.డి ఖాజామొయినుద్దీన్, జిల్లా కో-ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్‌లు ఈ సందర్భంగా మాట్లాడారు. ఫాంఆయిల్ రైతులు తోటలకు 30నెలల లోపు క్రమపద్ధతిలో పూత తీయడంపై రైతులు అవగాహన కలిగి ఉంటే దాని మూలంగా పంట సాగువృద్ధి చెందుతుందన్నారు. ఫీడింగ్, ఫర్టిలైజేషన్, నీటి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫాం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల ఆశ్రమ సంఘం భవనాన్ని సందర్శించిన రాష్ట్ర అధ్యక్షులు నరసింహారావు

బీబీనగర్, మే 30 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలోని వయో వృద్ధుల ఆశ్రమ సంఘం భవనాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహారావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవనానికి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల సంఘం జిల్లా అధ్యక్షులు శెట్టి బాలయ్య, కార్యదర్శి వెంకటేశం, మండల అధ్యక్షులు కాసుల సత్యనారాయణ, బొర్రా లింగారెడ్డి, ఎర్రం మనోహర్, బండారి ఆగమయ్యగౌడ్, బండల ప్రసాద్ తదితరులున్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ


**చౌటుప్పల్, మే 30 ప్రభాతవార్త** చౌటుప్పల్‌లోని మారుతీనగర్‌లోని పెరుమాళ్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్లను గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆవిష్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, ఆలయ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాసచారి, కోశాధికారి పోలోజు శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులు అన్నమోని చంద్రయ్య, నాయక ఉలు ముత్యాల భూపాల్‌రెడ్డి, హన్మంతరెడ్డి, దేవ రాజు, ఎన్నం బాలరాజు, దోర్నాల పద్మరుషి, సుంకి రవి, కర్నాటి జనార్దన్, గుర్రం బాలరాజు తదితరులున్నారు.



# గొర్రెల పంపిణీపై చేతులెత్తేసినట్లేనా ..?

- డీడీల సొమ్ము వెనక్కి ఇవ్వాలని అధికారుల నిర్ణయం
- అయోమయంలో జీవాల కాపరులు
- నోరు మెదపని అధికార యంత్రాంగం

**గుండాల, ప్రభాతవార్త :** గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడే వాతావరణమే కొట్టొచినట్లు కనిపిస్తుంది. జీవాల పెంపకాన్ని నమ్ముకుని బతుకు భారాన్ని కొనసాగిస్తున్న గొల్ల కురుములకు చేయూత అందించాలనే మహోన్నత లక్ష్యంతో గత ప్రభుత్వం అమలు చేసిన జీవాల పంపిణీ కార్యక్రమంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. దొరికిన చోటేల్లా అప్పు సప్పు చేసి లబ్ధిదారుల కాంట్రిబ్యూషన్ కింద రూ.43,750 చొప్పున యాదాద్రి భువనగిరి జిల్లాలో 342 మంది డీడీలు చెల్లించి నెలలు గడిచిపోతున్నాయి. నిత్యం గొర్రెల పంపిణీ కోసం ప్రభుత్వ అధికారుల చుట్టూ జీవాల కాపరులు చెప్పులు అరిగేలా తిరుగుతున్న వారి గోస తీర్చే నాధుడే కరువయ్యారు. గత ప్రభుత్వం 2017 జూన్ 20న జీవాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలాదిమంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా జిల్లాలో 34,045 లబ్ధిదారులు ఉండగా మొదటి విడత 18,655 మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేశారు. రెండవ విడత 15,390మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉండగా అందులో 3,132 మంది లబ్ధిదారులు రూ.43,750 చొప్పున డీడీలు చెల్లించారు. ఇందులో కేవలం 2,790 మంది లబ్ధిదారులకు మాత్రమే గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. మరో 342 మంది లబ్ధిదారులు డీడీల రూపకంగా రూ.43,750 చొప్పున చెల్లించి నెలలు గడిచిపోతున్నా బాధిత లబ్ధిదారులకు జీవాలను అందించాలనే ఆలోచనలను సైతం కలగకపోవడం గమనార్హం. కాగా .. జీవాల వృత్తినే నమ్ముకుని బతుకు పోరాటం సాగిస్తున్న గొల్ల కురుమలకు చేయూత నివ్వాల్సిన అధికార యాంత్రాంగం సైతం జీవాల పంపిణీ వైపు కసరత్తు చేయకపోవడం పట్ల బాదిత కుటుంబాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ముచ్చటగా ఏడేండ్లు గడిచిపోతున్నా నేటికి యాదాద్రి జిల్లా పరిధిలోనే గుండాల, మోత్కూరు. రామన్నపేట, వలిగొండ, ఆత్మకూరు(ఎం), మోటకొండూరు తదితర మండలాల్లో లబ్ధిదారులు డీడీలు చెల్లించి జీవాల పంపిణీ కోసం చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. డీడీల కాంట్రిబ్యూషన్ వాటాల కోసం పుస్తె పోగులను తాకట్టు పెట్టి తెచ్చిన డబ్బులకు వడ్డీలు చెల్లించలేక ఇక్కట్లకు గురవుతున్న అనేకమంది లబ్ధిదారులు తాము చెల్లించిన డీడీ డబ్బులను తిరిగి ఇవ్వాలంటూ అధికార యంత్రాంగంపై కాళ్ళ వేళ్ళ పడి బ్రతిమలాడుకునే దుస్థితి జిల్లాలో నెలకొంది. సుమారుగా 150 మంది లబ్ధిదారులు తాము కట్టిన డీడీల డబ్బులు తిరిగి చెల్లించాలంటూ ఏకంగా జిల్లా ఉన్నతాధికారులకు ధరఖాస్తులు చేసుకోవడం పట్ల గొల్ల కురుమల పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో ఇట్టే అవగతం అవుతుంది. ఏండ్ల తరబడి నుంచి వృత్తినే నమ్ముకుని జీవనం గడుపుతున్న గొల్ల కురమలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలని గత పాలకులు గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడితే గత డిశంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం డీడీలు చెల్లించిన లబ్ధిదారులకు అయినా గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేలా అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలను జారీ చేయలేక పోయింది. అనేక పర్యాయాలు జీవాల కాపరులు జిల్లా కేంద్రంలో జీవాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రయోజనం లేకుండా పోవడంతో విసిగి వేసారిన పలువురు కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడించడంతో పాటు, తమకు మిగిలింది ఆత్మహత్యనే శరణ్యం అంటూ జీవాల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న అధికార యంత్రాంగం ముందు కన్నీళ్ళ పర్యంతం వ్యక్తం చేసిన సంఘటనలు సైతం లేకపోలేదు. దీంతో ఎలాగైనా తాము జీవాల పంపిణీ చేసే పరిస్థితి లేదని భావించిన అధికార యంత్రాంగం డీడీలు చెల్లించిన లబ్ధిదారులు తమ డబ్బులు తమకు ఇవ్వాలని ధరఖాస్తులు చేసుకుంటే తిరిగి చెల్లిస్తామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు తేల్చి చెప్పడంతో సుమారుగా 150 మంది లబ్ధిదారులు జిల్లా అధికారులకు ధరఖాస్తు చేసుకున్నారు. దశల వారీగా డీడీలు చెల్లించిన లబ్ధిదారులకు తిరిగి డబ్బులు చెల్లించేందుకే మొగ్గు చూపుతున్నారే తప్ప జీవాల పంపిణీ కార్యక్రమానికి కసరత్తు చేసే ఆలోచనలు దరిదాపుల్లో కనిపించడం లేదు. జీవాల పంపిణీపై వేలాది కుటుంబాలు ఆధారపడి బతుకు పోరాటాలు సాగిస్తున్న జీవాల కాపరులకు మరింత చేయూత ఇస్తుందని భావించినప్పటికి ఆశలు అడియాశలుగానే మిగిలిపోతున్నాయని బాధిత కుటుంబసభ్యులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేస్తే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలను ఎదుర్కోక తప్పని వాతావరణం గ్రామాల్లో నెలకొంది.




# హనుమజ్జయంతి రోజున యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీయాదగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామి వారి జయంతోత్సవం జూన్ 1వ తేదీన పురస్కరించుకుని దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో ద్వారా తెలియజేశారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి 12.30 గంటల వరకు శ్రీస్వామి వారి ప్రధానాలయం, పాతగుట్ట నందు గుండం శ్రీఆంజనేయస్వామి వారి ఆలయం నందు విష్ణుపుష్కరిణి నందు గల శ్రీఆంజనేయస్వామి వారి ఆలయం నందు అష్టోత్తర మన్యసూక్త పారాయణంచే అభిషేకం, లక్ష తమలపాకులచే అర్చన, మహానివేదన మొదలగు పూజాధికములు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శ్రీ స్వామి వారి జయంతి మహోత్సవంలో భక్తులందరూ పాల్గొనుటకు విష్ణు పుష్కరిణి నందు గల ఆంజనేయ స్వామి వారి ఆలయం నందు నిర్వహించే లక్ష తమలపాకుల అర్చనలో పాల్గొను దంపతులకు రూ.516లు నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు.

# ఎజెండా ఇవ్వలేక చేతులెత్తేసిన కీలక శాఖలు

**అధికారుల వైఖరిని ఎండగట్టేందుకు సిద్ధమవుతున్న ప్రజాప్రతినిధులు**



**గుండాల ప్రభాతవార్త:** ప్రతి మూడు మాసాలకు ఒకసారి మండల స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సర్వసభ్య సమావేశానికి కీలక శాఖల ప్రభుత్వ అధికారులే ఎజెండాల అంశాలు ఇవ్వకుండానే చేతులెత్తేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రతి మూడు మాసాలకు ఒకసారి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశంలో చర్చించడమే కాకుండా సమన్వయంతో ప్రజా ప్రతినిధులు, అధికారులకు ముందుకు వెళ్లేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాల్సిన సమావేశానికి కీలకమైన పంచాయతీరాజ్, విద్యాశాఖ, అప్కారి, అటవీశాఖ, రోడ్డు గ్రామీణ నీటి సరఫరా విభాగం, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, విద్యుత్ శాఖ ఉద్యానవన శాఖతో పాటు కీలకమైన మరికొన్ని శాఖలు నేడు మండల పరిషత్ కార్యాలయంలో జరగబోయే సర్వసభ్య సమావేశానికి ఎజెండా అంశాలు ఇవ్వలేకపోయారు. వాస్తవంగా సర్వ సభ్య సమావేశంలో పాల్గొనే ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం వివిధ శాఖల పర్యవేక్షణలో కొనసాగిన అభివృద్ధి పనుల నివేదికలతో పాటు చేపట్టబోయే అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ అభివృద్ధి నిధుల వివరాలతో పాటు శాఖ పురోగతిపై ప్రగతి నివేదికలను ఎజెండా రూపంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు లిఖితపూర్వకంగా అందించాల్సి ఉంది. ఇంతటి కీలకమైన సర్వసభ్య సమావేశానికి ఎజెండా అంశాలు ఇవ్వకపోవడం కాకుండా కొన్ని శాఖల ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందిని మండల పరిషత్ సర్వసభ సమావేశాలకు పంపుతూ కాలం వెళ్లదీస్తున్నారే తప్ప సమస్యల పరిష్కారానికి చొరవ చూపటం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోట్లాది రూపాయలు వెచ్చించి మండల పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ వీటిని పర్యవేక్షించే విద్యా శాఖ పంచాయతీరాజ్ ఇంజనీర్ విభాగం శాఖల అధికారులే కీలకమైన సర్వసభ్య సమావేశానికి ఎజెండా నివేదికలు పొందుపరచకపోవడం గమనార్హం. దీనికి తోడు ప్రభుత్వం ఇటీవల గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు ఉచితంగా విద్యుత్ సరఫరాను చేస్తున్న అంశాలతో పాటు నిజమైన లబ్ధిదారులకు ఏఏ గ్రామాల్లో తప్పిపోయారో కోడికరించి సంబంధిత వివరాలను సైతం మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఇవ్వాల్సిన విద్యు శాఖ అధికారులు సైతం ఎజెండా అంశాల పొందుపరచక పోవడమే పై మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు ఎజెండా నివేదిక లేవని కీలక శాఖల అధికారుల వైఖరిని ఎండగట్టేందుకు సమాయత్త అవుతున్నట్లు సమాచారం.

# పుట్టిన రోజు విందులు, రాత్రుళ్లు చిందులు


మొదటి పేజీ తరువాయి

పుట్టిన రోజు వస్తే 10 మంది కూడి ఇంట్లో చేసే వేడుకతోపాటు, గుడికి వెళ్లి పూజలు చేసే రోజులు పోయి కొత్త రకం పాశ్యాత్య సంస్కృతి ప్రబలి యువకులు మత్తు పదార్థాలకు బానిస లుగా మారి మత్తులో జోగే కార్యక్రమాలుగా పుట్టిన రోజు వేడుకలు మారుతున్నాయి. కుటుంబ సభ్యుల మద్య నాడు సాంప్రదాయబద్దంగా పుట్టిన రోజు వేడుకలు చేసుకొని పెద్దల ఆశీర్వాదం వంటివి చేసి ఇరుగు, పొరుగును పిలిచి తేనీటి విందు, లేదా భోజనం పెట్టే ఆచారాలు పోయి స్నేహితులంతా కలిసి కొత్త కొత్త పోక డలతో రోడ్ల మీదనే బైక్‌లు పెట్టి, మైక్‌లు పెట్టి కేక్‌లు కట్ చేసి ఇష్టం వచ్చినట్లుగా తాగి రోడ్ల మీదనే నృత్యాలు చేస్తూ వచ్చీ పోయే వారిని ఆట పట్టించే విధంగా విష సంస్కృతితో కూడిన వేశాలు నేడు ఎక్కువయా ్యయి. పేద, గొప్ప తేడా లేకుండా ఈ రోజు కుర్రకారు తమ పుట్టిన రోజుల సందర్భంగా స్నేహితులను పిలిచి చుక్క, ముక్క, సిగరెట్‌తో జల్సా చేస్తున్న కార్య క్రమాలు నిత్యం పెరుగుతున్నాయి. ఈ పుట్టిన రోజు వేడుకల కోసం కొంత మంది అందుకు కావలసిన డబ్బుల కోసం అప్పులు చేసి సంబరాలు చేసే వారు కొందరైతే, మిత్రులను సంతోషపెట్టడానికి ఇంట్లో డబ్బులు కాజేయడం, చిన్న చిన్న దొంగతనాలు చేయడం చేస్తున్న సంఘటనలు కూడ అక్కడక్కడ కనపడుతున్నాయి. సెల్ ఫోన్ వాడకాలు పెరిగిన తర్వాత ఈ రకమైన సంబరాలు పెరిగి అంబరాన్నంటుతున్నాయి. తాగిన మత్తు లో యువత రోడ్ల మీద చేస్తున్న రచ ్చ అంతా ఇంతా కాదు దీనివల్ల అక్కడక్కడ మద్యం మత్తులో ఘర్షణలు పడి పోలీస్ స్టేషన్ల వరకు పంచాయితీలు వెళ్లే పరిస్థి తులు నిత ్యం మనకు కనపడుతున్నాయి. అలాగే కేవలం పుట్టిన రోజు వేడుకలే కాకుండా వివాహాలు, ఇతర శుభకార్యాల్లో, చావు వేడుకల్లో సైతం ఈ పాశ్చాత్య సంస్కృతి నేడు బాగా పెరిగి పోయింది. ఈ వేడుకల పేరుతో చేసే ఖర్చు విచ్చలవిడిగా పెరిగిపోవడం వల్ల యువత వేల రూపాయలు మద్యం, మటన్, చికెన్, ఇతర అవసరాలకు చెల్లించాల్సిన పరిస్థితి పెరుగుతుంది. పుట్టిన రోజు వేడుకలకు విందు ఏర్పాటు చేయకపోతే స్నేహితుల మద్య చులకన అయిపోతామనే భావన ఉండటంతో గత్యంతరం లేక విందులు, వినోదాలకు పెద్ద ఎత్తున డబ్బులు వృధా ఖర్చు చేస్తున్న యువకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. ఈ విషయంలో తల్లిదండ్రులు, మేధావులు, ఉపాధ్యాయులు నేటి యువతను చైతన్యం చేసి ఈ చెడు సంస్కృతి నుంచి దూరం చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సామాన్యుడు సర్పంచ్ కాగలడా?

**నేటి రాజకీయాల్లో పెరిగిన డబ్బు వాడకం**

**పనులు కావాలంటే ముట్టజెప్పుకోవాల్సిందే**




**తిరుమలగిరి, ప్రభాతవార్త:** నేటి సమాజంలో సర్పంచ్ పదవి పై ఆశావహుల కలలు కలగానే మారాయి. ఆత్మాభిమానం ఉన్న వారి సంగతి దేవుడెరుగు, లోకం మాట చిన్న గ్రామ పంచాయతీ అయితే రూ. 5లక్షలు పెద్ద గ్రామపంచాయతీ అయితే రూ. 20 లక్షలు ఖర్చుపెట్టి సర్పంచ్‌గా గెలిచాక ఆ వ్యక్తికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు గ్రామ పంచాయతీకి ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అరా కోర నిధులతో బుగ్గలు ( వీధి దీపాలు) వేయడం, చెడిపోయిన బోర్‌లనూ రిపేర్ చేయడం, ఉన్న నిధులతో సీసీ రోడ్ వేయడం అదనంగా బోర్లు వేయించడం మోరీలు తీయడం. ఇదిలావుండగా రాష్ట్ర ప్రభుత్వం నుండి అభివృద్ధికి నిధులు రాక పొద్దుగాల ఉదయం 6 గంటలకు లేసి తయారయ్యి రోజూ ఎమ్మెల్యే ఇంటికి పోయి రాత్రి పది దాకా ఎమ్మెల్యే ఏ ఊరికి ప్రోగ్రామ్ ఉంది. అంటే ఆ ఊరికి పోయి రోజు మొత్తం టి టిఫిన్ మీద, సమోసాల మీద బతికీ రాత్రి పదింటికీ ఇంటికి వచ్చి బుక్కెడంత బువ్వ తిని మళ్ళీ తెల్లారి లేచి మల్ల గట్లనే ఎమ్మెల్యే వద్దనే రోజులు గడపాలి. అందులో భాగంగానే ఈ సర్పంచ్ మనోడే మన వాడు లే మన అభిమానే అని ఏ రెండు ఏండ్లకో, మూడు ఏండ్లకో ఒక్క పని ఇస్తే దానికి డిఈలు 3 శాతం ఏఈలు 5 శాతం ఈఈలు 2 శాతం అన్నీ అయినంక ఎంబి తీసుకొని గ్రామ కార్యదర్శికి చెక్ కొరకు పోతే 3 శాతం నుంచి 6 శాతం వరకు డిమాండ్ చేసి తిప్పి తిప్పి పై పర్సంటేజి తీసుకొని చెక్ రాసుకొని ఎస్టిఓకు పోతే దానికి ఫ్రీజిగ్ ఎప్పుడు వస్తాయో తెలువదు. కమిషన్ ఇచ్చి ఒక్క పని సీసీ రోడ్, లేదా ఇంకా ఏదైనా చిన్న పని ఇస్తే దానికి పైసలు బయట నుండి రెండు రూపాయలు కొన్ని గ్రామాల్లో అయితే రూ. 5కు వడ్డీకి తెచ్చి ఆపని చేపించినాక ఆ పని మొత్తం అయ్యాక ఆ పని పైసల కోసం మళ్ళీ ఆఫీసుల చుట్టూ తిరిగి ఏడాదికో వాడిని, వీడిని బతిలాడి చేసిన పని పైసలు మంజూరు చేస్కొని మిత్తి తెచ్చిన కాడా కట్టంగా సర్పంచ్ మిగిలేది ఏం పండగలకు నవరాత్రులకీ తెల్లారితే ఎవరు ఏమీ అడుగు తారో తెలవదు సచ్చిన, బతికిన సర్పంచ్ అలుమగలు కోట్లాడుకున్న సర్పంచ్ పండుగలకు లైట్లు, కనీస వసతులు ఏర్పాటు చేసించడం కోసం జేబుల నుండి సొంత పైసలు తీసి పెట్టడం వాటికి సంబంధించిన బిల్ వస్తే తీసుకోవడం లేకపోతే వదిలేయ్యడం బిల్ వస్తే తీసుకోవడం లేకపోతే వదిలెయ్యడం. తర్వాత ఊరిలో ఉన్న సర్పంచ్ వ్యతిరేక వర్గం వాళ్ళు చేసే తీట పనులు అనగా సర్పంచ్‌ల మీద కేసులు పెట్టించడము. వీధి దీపాలు పగల గొట్టడం, నల్లాల బావి మోటార్ కాలబెట్టడం. లేదు ఇక 5 ఏళ్లలో వచ్చే బజారులో మంచి మోరం పోయలేదని ఫిర్యాదు చేయడం లాంటివి వల్ల వాటికి కూడా జేబుల నుండి సొంత పైసలు తీసి పెట్టడం మళ్ళీ రాత్రి ఎవడో ఒకడు తాగి వచ్చి కావాలని సర్పంచ్‌ని కుక్క బూతులు తిట్టడం ఇవన్నీ భరిస్తూ, ప్రభుత్వం నుండి పైసలు రాక భూమి ఉన్నోడు భూమి అమ్ముకొని, భూమి జాగా ఆస్తులు లేని వాడు ఎం పని చేస్తలేదు అని జనం చేతిలో తిట్లు తినుకుంటు బతుకుతున్నారు. సర్పంచ్‌లు మీకు కోటి సలాంలు. ఇది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ సర్పంచ్‌ల రోజు వారి 5 ఏళ్ల జీవితం. పరిస్థితి ఇలాగే ఉంటే యువత రాజకీయాల్లోకి ఎలా వస్తది వ్యవస్థలో మార్పు ఎలా తెస్తాది..? డబ్బులు తీస్కొనిది డిఈ, ఏఈ, ఈఈలు ఎంబీ ఇవ్వరు ఎంబి తెచ్చినంక గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఉపసర్పంచ్ సిగ్నేచర్ చెక్ పైన పెట్టాలంటే 25 శాతం నుంచి 40 శాతం వరకు ఇవ్వాలి. మల్లి ఉపసర్పంచికి 5 శాతం ఇవ్వాలి. అప్పుడప్పుడో, పండుగకో ఎంపీఓ, ఎంపీడీఓలకి కూడా ముట్టే జెప్పాలే లేకపోతే పల్లెప్రగతిలో మార్కులు ఎయడు. గిసొంటి పరిస్థితిలు పెట్టుకొని ఎలా ఒక ఆత్మభిమానం ఉన్న ఉన్న వ్యక్తి ప్రస్తుత రాజకీయాల్లోకి రాగలడా..? ఇది ప్రస్తుతం రచ్చబండ వద్ద పల్లెల్లో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నాయకుల నోట మాటలు, లోకం గుస గుసలు వినిపిస్తున్నాయి.

# మహిళా సంఘాల ఉపాధికల్పన, ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**త్వరలో మహిళా శక్తి పాలసీ.. సందీప్‌కుమార్ సుల్తానియా**



**భూవనగిరి,ప్రభాతవార్త:** మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం మెరుగైన శిక్షణలు ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా అన్నారు. గురువారం ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలోని ఐకెపి భవనంలో మహిళ స్వశక్తి కుట్టు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు అందించే లక్ష్యంతో రాష్ట్రంలో 70 లక్షల జతల దుస్తులు కుట్టిచ్చే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామన్నారు. జూన్ 12న ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను విద్యార్థులు ధరించి పాఠశాలలకు హాజరు కావాలని కోరారు.అన్ని జిల్లాల్లో 45 రోజుల్లో మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఎంతో బాధ్యతాయుతంగా దుస్తులు నాణ్యతతో సిద్ధం చేస్తున్నారని సూర్యాపేట జిల్లాలో పర్యటించడం జరిగిందన్నారు.గతంలో దుస్తులు ప్రైవేట్ సంస్థలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాలలో ఒక్కొక్క మహిళర రోజుకు 7 జతలు అందిస్తున్నారని తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ పరంగా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.త్వరలో మహిళా శక్తి పాలసీని రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటిలు చేపట్టాన్నారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండలంలో కటింగ్ మిషన్లు అందించడం జరుగుతుందని,ఇకపై ప్రతి పనిలో మహిళా సంఘాలకు చేయూత కల్పించనున్నట్లు పేర్కొన్నారు.అనంతరం మహిళలు కుట్టుతున్న తీరును పరిశీలించి మహిళలను, జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో 23 మండలల్లో గల 783 ప్రభుత్వ పాఠశాలలో 43245 విద్యార్థుల దుస్తులకు గాను 62 ప్రాంతాలలో 721 మహిళా సంఘాల సభ్యులచే ఇప్పటివరకు 31940 మంది విద్యార్థులకు దుస్తులు సిద్ధం చేశామన్నారు.మిగిలిన దుస్తులు నిర్థేశించిన సమయంలోగా అందించడం జరుగుతుందని అన్నారు.ప్రతి మహిళా సంఘాలకు ఆదాయ వనరులు పెంపొందించే దిశగా మేరుగైన శిక్షణ ఇస్తున్నట్లు,నాణ్యమైన దుస్తులు అందిస్తున్నామని,పాఠశాల పున: ప్రారంభంనుండి ప్రతి విద్యార్థి నూతన దుస్తులు ధరించి వచ్యే విదంగా అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులకు సూచనలు జారీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో మధుసూదన్‌రాజు, సిఈవో అప్పారావు, డిఈవో అశోక్, మిషన్ భగీరథ సిఈ వెంకటేశ్వర్లు, ఏపిడి సురేష్‌కుమార్, ఎంపిడివో హసీం, ఏఈ రవికుమార్, ఎంపివో సంజీవ్ ఏపిఎం మంజుల, సిసిలు చందు,సుధాకర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి

## మిర్యాలగూడ ఎఇఓ అజ్మీరా సైదులునాయక్

మిర్యాలగూడ, మే 30 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో పంటలకు సాగు చేసే రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని మిర్యాలగూడ మండల విస్తరణాధికారి అజ్మీరా సైదులునాయక్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం నందిపహాడ్, గోపసముద్రంతండా, కురియాతండా గ్రామాల్లో రైతులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి విత్తనాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. రైతులు ట్యాగ్ ఉన్న సంచి విత్తనాలను వినియోగించాలని, ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి తప్పని సరిగా రశీదు తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల మాత్రే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగు, జనుము విత్తనాలు రాయితీపై అందుబాటులో




ఉన్నాయని, కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, అధార్‌కార్డు తీసుకొని విత్తనాలను తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగిరెడ్డి, బలరాము, సైదానాయక్, వెంకటేష్, సోనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాన్ ఊరేగింపు

## -ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, రఘువీర్‌రెడ్డి

మిర్యాలగూడ, మే 30 ప్రభాతవార్త



అడవిదేవులపల్లి మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన మాన్ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ



ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలుసాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ఈ కార్యమ్రంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, ధీ రావత్ స్కైలాబ్‌నాయక్, చిరుమర్రి కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, కందూల నర్సింహ్మారెడ్డి, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి కార్మికుల సమ్మె

మిర్యాలగూడ, మే 30 ప్రభాతవార్త



జిఓ 60 ప్రకారం మిర్యాలగూడ ఏరియా అసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించాలని, లేదంటే జూన్ 15 నుండి సమ్మెకు దిగుతామని మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రకటించారు. ఈ మేరకు గురువారం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి, కార్మిక సంఘం నాయకులు మహమ్మద్ సయీద్, సైదులు, అంజిబాబు, కొండల్, హుద్దాస్, నాగరాజు, శ్యామల, శాంతమ్మ, ఫర్వీన్, కళమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెన్సింగ్ ధ్వంసం చేశారని పోలీసులకు ఫిర్యాదు

మిర్యాలగూడ, మే 30 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన అలుగుబెల్లి సైదిరెడ్డి వ్యవసాయ భూమిలో ఉన్న పెన్సింగ్ కడీలను అక్రమంగా కూల్చివేశారనిబాధితుడు గురువారం మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం తడకమళ్ల శివారులోని సర్వేనెంబ: 718లో పట్టా 3.16 భూమి ఉందన్నారు. ఈ వ్యవసాయ భూమిలో చుట్టూ ఉన్న పెన్సింగ్‌కు అమర్చిన రాతీస్తంభాల కడీలను బుధవారం రాత్రి అదే గ్రామానికి చెందిన మొగిలిచర్ల వెంకన్న, సావిత్రమ్మ, శ్రీను,పద్మ,సురేష్, ఎల్లమ్మ, పిచ్చయ్య, సత్యంతో పాటు మరికొందరు కలిసి 800 స్తంబాలను అక్రమంగా తొలగించారన్నారు. సదరు వ్యక్తులు చేసిన ధ్వంసంతో తనకు రూ.15లక్షల అస్థినష్టం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

త్రిపురారం,30మే,ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మండల కేంద్రానికి చెందిన ఈట పార్వతమ్మ గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె పార్థీవ దేహాన్ని స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి దహన సంస్కారాల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పడిశల సుమలత, వెంకన్న, తదితరులు ఉన్నారు.

# జ్యోతిష్యులు నమ్మి పోవద్దు

## -ప్రముఖ వాసు సిద్ధాంతి సత్యనారాయణయాదవ్

మిర్యాలగూడ, మే 30 ప్రభాతవార్త



జూన్ 4న వెలువడే సాధారణ ఎన్నికల్లో కొందరు జ్యోతిష్యులు నాయకుల గెలుపు ఓటమిలపై జోస్యం చెప్పుతున్నారని, వాటిని పేద, మధ్య తరగతి ప్రజలు నమ్మి బెట్టింగ్‌లకు పాల్పడి అర్థిక ఇబ్బందులకు గు రికావద్దని ప్రముఖ వాస్తు నిపుణులు మా మిడి సత్యనా రాయణ యాద`వ్ తెలి పారు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ గెలుపు ఓట ములు సహాజమని, జ్యోతిష్య శాస్త్రం చాలా గొప్ప శాస్త్రమని, కాని పూర్తిస్థాయిలో తెలుసుకోకుండా వ్యాపార కోణంలో చూస్తూ, దాని అనుసరించడంలో విఫలమవుతున్నారన్నారు. ప్రజలు ఇట్టి జ్యోతిష్యంపైఉన్న నమ్మకంతో సోషల్‌మీడియాలో వచ్చే ప్రకటనలను, సందేశాలను చూసి ఎవరు తొందరపాటుకు గురై బెట్టింగ్‌లకు పాల్పడి మోసపోవద్దన్నారు.

# నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం


కట్టంగూర్, మే 30,ప్రభాతవార్త

మండలంలోని అయిటిపాముల సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కట్టంగూర్, ఈదులూరు సబ్‌స్టేషన్ల పరిధిలోగల గ్రామాలకు సింగిల్ ఫేజ్ కరెంట్ మాత్రమే సరఫరా ఉంటుందని మండల విద్యుత్ అధికారి(ఎఈ ఆపరేషన్) ఆర్.ఎన్.జె.కుమార్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. కావున మండలంలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి మే 30 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న



పెన్‌పహాడ్,30మే,(ప్రభాతవార్త):
పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీనుండి పోటీ చేసిన కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయంమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్లుగానే కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో 17 స్థానాలకు గాను 13 స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అదేవిధంగా ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికల ప్రకారం కమిటీలను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు వచ్చేనెల 4న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యంఅని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ నెల 27న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమన్నారు.ఈ రెండు ఎన్నికలకు సహకరించిన ఓటర్లకు, పార్టీ నాయకులకు , కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మూతపడిన ప్రభుత్వ బడులను తెరిపించాలి

మూతపకల్,30మే,(ప్రభాతవార్త):
జూన్ 3నుండి జరగబోయే బడిబా కార్యక్రమంలో మూతపడిన ప్రభుత్వ బడులను తెరిపించి ఉపాధ్యాయులతో విద్యార్థుల నమోదు ప్రక్రియను చేపట్టాలని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్,న్యాయవాది లింగంపల్లి భద్రయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో బడులు మూతపడిన ఆవాసాలైన రామలింగాపురం,బద్యతండ గ్రామాల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను సేకరించారు. జిల్లా వ్యాప్తంగా మూతబడిన,మూసివేయబడిన ప్రభుత్వ పాఠశాలలను అన్నింటిని తెరిపించి పేదలకు విద్యను అందుబాటులో ఉంచాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి సరిపోయే ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. అదేవిధంగా పర్యవేక్షణ అధికారుల పోస్టులను అన్నింటిని యుద్ధప్రాతిపదికన నియమించి పాఠశాలల పర్యవేక్షణ పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో రేపాక లింగయ్య, చామకూరి నర్సయ్య,నారబోయిన వెంకట్ యాదవ్, జి.కోటయ్య, ఆవుల నాగరాజు, నాగేందర్ నాయక్, మాదవరెడ్డి, యోగానంద, ఆనంద భాస్కర్,క్రాంతి కుమార్, పాతులోతు వెంకన్న,రాజ శేఖర్, నకిరేకంటి వెంకన్న,అంబేద్కర్, చిరంజీవి, దీకొండ వెంకటేశ్వర్లు, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి ఫెర్టిలైజర్స్ దుకాణం ప్రారంభించిన

## పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి



మూతపకల్,30మే,(ప్రభాతవార్త):
మండల పరిధిలోని చిన్న నెమిల ఎక్స్ రోడ్‌లోని రెడ్డి కాంప్లెక్స్‌లో శ్రీ మహాలక్ష్మి ఫెర్టిలైజర్స్,ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ దుకాణంను గురువారం పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఫెర్టిలైజర్స్ దుకాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దుకాణదారులు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందించి కావల్సిన మందులను సకాలంలో అందజేస్తూ తమ సహాయ సహకారాలను అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ,మేంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న,చురిగి రామచంద్రు, మల్లారెడ్డి,రఘు, దుకాణం నిర్వాహకులు రమా శ్రీనివాస్,రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందించిన పోలీసులు

## .ప్రతి రోజు పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలిపిన ఎస్ఐ

పెన్‌పహాడ్,30మే,(ప్రభాతవార్త):



వార్త

వైన్ షాపులను తలపిస్తున్న ప్రయాణ ప్రాంగణం

వార్త జాతీయ తెలుగు దినపత్రికలో గురువారం ప్రచురించబడిన "వైన్ షాపులను తలపిస్తున్న ప్రయాణ ప్రాంగణం" అనే కథనానికి స్థానిక పోలీసులు స్పందించారు మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణంలో ఉన్న ఖాళీ బీరు సీసాలను తొలగింపవజేసి ఎస్ఐ పెరిక రవీందర్ మాట్లాడుతూ ప్రయాణ ప్రాంగణాల్లో ఆకతాయిలుఎవరు కూడా మద్యం సేవించవద్దని, రాత్రి సమయాలలో ప్రయాణం చేయనివారు ఎవరూ ప్రయాణ ప్రాంగణంలో ఉండవద్దని హెచ్చరికలు జారీ చేశారు.ప్రతి రోజు పెట్రోలింగ్ ద్వారా పర్యవేక్షణ నిర్వహిస్తామని ,ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు స్థానికులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో కొరడా ఝులిపిస్తున్న పోలీసులు

## బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు

## ఎస్ఐ కె.రంగారెడ్డి

మర్రిగూడ,30మే,(ప్రభాతవార్త):




గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి హెచ్చరించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నిర్వహించే అక్రమ వ్యాపారులపై సంబంధిత అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు.ఈ క్రమంలో మర్రిగూడ మండలంలో గురువారం నాడు వట్టిపల్లి గ్రామంలో మర్రిగూడ ఎస్ఐ దాడులు నిర్వహించారు.అక్రమంగా విక్రయిస్తున్న 5 ఫుల్ బాటిల్స్,6 రాయల్ స్టాగ్ క్వార్టర్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సూర్యాపేట వార్త



# నేటి నుండి శ్రీ కంఠమహేశ్వర స్వామి,సురమాంబదేవి

## కళ్యాణ మహోత్సవ వేడుకలు

మోతె,30మే,(ప్రభాతవార్త):



గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి,సురమాంబదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు మోతెలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం జల బిందెలు,శివ పార్వతుల పూజ ,శనివారం బోనాల ఊరేగింపు, ఆదివారం ఎల్లమ్మ తల్లి ,మైసమ్మతల్లి మోకు ముస్తాదుల పూజలు,గౌడ పురాణం చరిత్ర నాటకం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని వారు కోరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు త్వరగా పూర్తి చేయాలి

## ఎంపిడివో సునీత

మూతపకల్,30మే,(ప్రభాతవార్త):



అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను పాఠశాలలు ప్రారంభించకముందే పూర్తి చేయాలని ఎంపిడివో సునీత అన్నారు.గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపివో శశికళ, ఏఈ లావణ్య,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ,మహిళా సంఘ అధ్యక్షురాలు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 5న మండల సర్వసభ్య సమావేశం

కట్టంగూర్, మే 30,(ప్రభాతవార్త)
మండల సర్వసభ్య సమావేశాన్ని జూన్ 5వతేదీన ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య అధ్యక్షతన జరుగుతుందని కట్టంగూర్ ఎంపిడిఓ పెరుమాండ్ల జ్ఞానప్రకాశ్‌రావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు సమగ్ర సమాచారంతో సర్వసభ్య సమావేశానికి హాజరుకావాల్సిందిగా ఎంపిడిఓ జ్ఞానప్రకాశ్‌రావు తెలిపారు.

# నిబంధనలు విస్మరిస్తే కటకటాల పాలే

## అధికార యంత్రాంగం గుండెల్లో రైళ్లు



తుర్కపల్లి (ప్రభాతవార్త): నిబంధనలను విస్మరించి దొడ్డిదారిన పట్టాల మార్పిడి చేస్తే జైలు పాలు కావాల్సిందే. అందుకు నిలువెతుతన నిదర్శనం నల్లగొండ జిల్లా పరిధిలోని నిడమనూరు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తూ అస్సైన్మెంట్ కమిటీ నిబంధనలను తుంగలో తొక్కి పట్టాల మార్పిడి చేసిన ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న దేశ నాయక్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిబంధనలను తుంగలో తొక్కి దొడ్డి దారిన భూముల రికార్డులను మార్పులు చేర్పులు చేసి జైలు పాలు కావాల్సిన వాతావరణం నెలకొనడంతో జిల్లాలోని రెవెన్యూ యంత్రాంగం గుండెల్లో రైతుల పరిగెత్తే వాతావరణం కనిపిస్తుంది.. ఇటీవల జిల్లాలోని కొంతమంది తహసిల్దారులు రెవెన్యూ చట్టం నిబంధనలను విస్మరిస్తూ కొంతమంది రియల్ ఎస్టేటర్లతో కుమ్మక్కై అధికారులు వెంచర్లు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి. జిల్లా పరిధిలోని గుండాల, ఆత్మకూర్(ఎం), మోటకొండూర్, ఆలేరు తదితర మండలాల్లో ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహిస్తూ నాలా చట్టాన్ని విస్మరించిన అధికారులపై ఇటీవల కొంతమంది జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సంఘటన లేకపోలేదు. ఏకకాలంలో ముగ్గురు తహసిల్దారుల్లో పాటు, ఒక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జైలు పాలైన సంఘటనతో యాదాద్రి జిల్లాలో పని చేస్తున్న అధికారులు అయోమయానికి గురైనట్లు తెలుస్తోంది.




# ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పూర్తి చేయాలి

భువనగిరి (ప్రభాతవార్త): జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులకు సూచించారు. గురువారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన అన్ని శాఖల అధికారులతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లను సమీక్షిస్తూ... జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతకవిష్కరణ జరుగుతుందని, అంతకు ముందు భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు.

# కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవ్

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి (ప్రభాతవార్త): రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సీడ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే తెలిపారు. గురువారం ఆయన వ్యవసాయ, పోలీస్ అధికారులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానకాలం 2024 సీజన్ పురస్కరించుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా విత్తన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు వ్యవసాయ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో 4 విత్తన స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాణ్యమైన విత్తన సరఫరా కోసం స్క్వాడ్ బృందాలు డీలర్ షాపులలో తనిఖీలు నిర్వహించడం, స్టాక్ రసీదులు పరిశీలించడం జరుగుతుందని, అక్రమ చర్యలకు పాల్పడితే విత్తన చట్టం 1966 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పిడి యాక్ట్ ప్రయోగించాలని తెలిపారు. విత్తన, ఎరువుల గోదాములను, డీలర్ షాపులను తనిఖీ చేయాలి, సీడ్ లైసెన్స్ పరిశీలించాలి, నేమ్ బోర్డ్, స్టాక్‌బోర్డ్, ధర జాబితా, బిల్లులు, డెలివరీ చలాన్‌లు, ఇన్‌వాయిస్‌లను పరిశీలించాలని, బుక్ బ్యాలెన్స్‌తో స్టాక్ పరిశీలించాలన్నారు. తనిఖీ సమయంలో గడువు ముగిసిన విత్తన స్టాక్ ఏమైనా ఉందా అని పరిశీలించారు. ఎంఆర్‌పి కంటే ఎక్కువ విక్రయించడం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలను నియంత్రించాలని, అలాగే రైతుల నుండి ఏదైనా ఫిర్యాదులు అందితే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నకిలీ విత్తనాల పట్ల కలిగే నష్టాలపై, మేలు రకం విత్తనాల ద్వారా వచ్చే లాభాలను వివరించాలని సూచించారు. విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు బ్రాండెడ్ విత్తనాలను కొనాలని, తప్పనిసరిగా బిల్లులు తీసుకొని దగ్గర ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు దేవీసింగ్, పద్మావతి, వెంకటేశ్వర్లు, నీలిమ, వ్యవసాయ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సాగిన సర్వసభ్య సమావేశం

గుండాల (ప్రభాతవార్త):




మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగ జరిగింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా సమావేశంలో ఎటువంటి తీర్మానాలు చేయకుండానే పలు సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ అధికారులకు సూచించారు. త్వరలో ప్రారంభం కానున్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఇటీవల హజ్ కమిటీ సభ్యులుగా నియామకమైన మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.శరీఫోద్దీన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఎండిఓ దేవికతో పాటు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల భూములు ఆక్రమిస్తే చట్టారీత్యా చర్యలు

## -ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సుమతి


రాజాపేట (ప్రభాతవార్త): దేవాదాయ శాఖ పరిధిలోని భూములను ఆక్రమిస్తే సహించేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకొనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుమతి తెలిపారు. గురువారం రాజాపేట మండలంలోని పాముకుంట గ్రామ పరిధిలో గల పండెండు పడగల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఆమె సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. దేవాలయాల భూములు మండల పరిధిలోని వివరాలు ఆమె చెప్పారు. నిత్యం ఆలయాల్లో ధూప దీప నైవేద్యం ఉండాలన్నారు. ఆలయాలలో పూజలతోనే ప్రజల సంక్షేమం గ్రామాల అభివృద్ధి శాంతి సౌభాగ్యం నెలకొంటాయన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు నరేషన ప్రత్యేక పూజలు చేసి వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో నరేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వీరయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ధూపదీప నైవేద్యం అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు ఉన్నారు. అంతకుముందు తహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయాల



రికార్డుల ప్రకారం మండలంలోని దేవాలయాలు ఆలయాల భూములు విస్తీర్ణం వివరాలను సంబంధిత రికార్డుల జిరాక్స్ కాగితాలను తీసుకున్నారు. మండలంలోని పలు దేవాలయాల భూములపై ఫిర్యాదులు వచ్చాయని ఆమె తెలిపారు. పాము కుంట దేవాలయంలో నిత్యం భక్తుల గోత్రనామాలతో అర్చక పూజలు చేయాలని సుమతి చెప్పారు.

# వంగపల్లి రామాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):



యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలోని శ్రీ సీతారామాంజనేయ స్వామివారి వార్షికోత్సవంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ వంటి తంతులను వీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కానుగు కవిత, బాలరాజు గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం

రాజాపేట (ప్రభాతవార్త): రాజాపేట మండల కేంద్రంలోని పలు విత్తనాల షాపులను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా టాస్క్ ఫోర్సు బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ సంచాలకులు దేవ్ సింగ్, పోచంపల్లి ఏవో ఇజాజ్ అలీఖాన్, వలిగొండ ఏవో అంజని, రాజాపేట ఏవో మాధవి, ఎస్సై నర్సింహారెడ్డి, కానిస్టేబుల్ నవీన్ బృందం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, బిల్ బుక్కులు, లేబుల్ లేని విత్తనాలు అమ్మకం నిలిపివేయాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడి యాక్టివ్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొనున్నట్లు దేవ్ సింగ్ హెచ్చరించారు. విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు తప్పకుండా రసీదు తీసుకోవాలని సూచించారు.



# వైభవంగా మండల పూజ మహోత్సవాలు

**నేరేడుచర్ల మే 30 ప్రభాతవార్త**

నేరేడుచర్లలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో గురువారం మండల పూజ మహోత్సవాలను అంగరంగ వైభవంగా అత్యంత సాంప్రదాయసిద్ధంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు నెమ్మని వెంకటరమణ, ఆలయ పూజారి ఆశీష్‌ల ఆధ్వర్యంలో గోపూజ, గణపతిపూజ, నవగ్రహ ఆరాధన,





పుణ్యాహవాచనము, సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకం, ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో వేద మంత్రాలతో మూల మంత్ర సహిత సుదర్శన హోమం, నైవేద్య ప్రసాద వితరణ చేశారు. ఆలయ నిర్మాణానికి విరాళాలిచ్చి సహకరించిన దాతలకు జ్ఞాపిక, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆలయం శంకుస్థాపన జరిపి 40 రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ మహోత్సవంలో గోపూజ, గణపతిపూజ అభిషేకాలు, సుదర్శన హోమాలతో వేదమంత్రాలతో ఆలయప్రాంగణం మార్మోగింది. పూజా కార్యక్రమాలలో పాల్గొని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసర ప్రాంతం మొత్తం భక్తులతో నిండిపోయింది. ఆలయ ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, రావులపల్లి ప్రసాద్, నాగండ్ల శ్రీధర్, రాచకొండ నాగమాధవరావు, పులిజాల వెంకటరమణారావు, మురారిశెట్టి రమేష్, గొల్ల సుధాకర్, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, వై.వెంకటరెడ్డి, జెట్టి వెంకన్న, మెట్టు వేణు గోపాల్‌రెడ్డి, మానుకొండ మాధవరెడ్డి, కొణతం చిన లచ్చిరెడ్డి, పాల్వాయి గోపాలకృష్ణ, శివ, మర్రు శ్రీనివాసరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు

**మేళ్లచెరువు మే 30 ప్రభాతవార్త**

మండలంలోని ఎర్రగట్టు తండలో గురువారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన దుకాణంలో వెంటనే బిల్లులు తీసుకోవాలని, ఆ బిల్లులపై విత్తనరకం, కొనుగోలు తేది, డీలర్ సంతకం, రైతు సంతకం ఉండేలా చూసుకోవాలని, గడువు దాటిన విత్తనాలు, వదులుగా ఉండి చిరిగిపోయిన ప్యాకెట్లు కొనుగోలు చేయవద్దని, బిల్లులపై దుకాణం పేరు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లైసెన్స్ నెంబర్, గ్రామం పేరు, బ్యాచ్ నెంబర్, విత్తనం గడువు తేదీలు, నికర తూకం, విత్తనం కంపెనీ పేరు తప్పనిసరిగా బిల్లుల నమోదు చేయించాలని, కొనుగోలు చేసిన వెంటనే డీలర్ వద్ద తూకం చూసుకోవాలని, మొలకెత్తే దశ, పూత దశలో పంటలోపం కనిపిస్తే వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని, విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని, విత్త నాలు తీసుకున్న వెంటనే మొలక శాతం చూసుకోవాలని, మొలక శాతం సంతృప్తికరంగా ఉన్న వాటి విత్తనాలనే భూమిలో వాడాలని తెలిపారు. ముఖ్యంగా పంట దిగుబడి భవిష్యత్ మొత్తం విత్తనాలపైనే ఆధారపడి ఉన్నందున విత్తనాలు ఖరీదు చేసేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి

**మేళ్లచెరువు మే 30 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మేళ్లచెరువులో గురువారం మండల సిఐటియు శాఖ ఆధ్వర్యంలో 54వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా బాధ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమల యజమానులు కార్మిక కుటుంబాలకు అన్ని విధాలా న్యాయం చేయాలని కోరారు. నిరుపేదలందరికీ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా అన్ని శాఖల



అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమాలలో వస్రాం, బాలు, నాగేశ్వరరావు, అశోక్, జబ్బార్, సైదా, నర్సింహారావు, సాంబయ్య, వీరస్వామి, మస్తాన్‌తోపాటు అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీహనుమజ్జయంతి ఉత్సవాలు

### భక్తులతో కిటకిటలాడిన ఆంజనేయస్వామి దేవాలయం

**హుజూర్‌నగర్‌రూరల్ మే 30 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో జూన్ 1 జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి అభిషేకాలు, సహస్రనామార్చనలు, ఆకుపూజ, అష్టోత్తరం, మంత్రపుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకట చలపతి, ప్రధాన అర్చకులు అలహరి నర్సింహాచార్యులు మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా 31 శుక్రవారం స్వామివారికి అభిషేకాలు, ఆకు పూజలు,



జూన్ 1 శనివారం ఉత్సవమూర్తికిసుప్రభాతసేవ, లక్ష్మనాగవల్లి దళపూజ, శాంతి కళ్యాణం, అన్నదాన కార్యక్రమం, పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 31, జూన్ 1 తేదీల్లో నిర్వహించే ఆకుపూజ కొరకు రూ.216లు, కళ్యాణ పీటలమీద కూర్చునే భక్తులు రూ.516లు దేవాలయంలోని కార్యాలయంలో చెల్లించిరశీదు పొందగలరని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమజ్జయంతిని విజయవంతం చేయాలని కోరారు.

## హుజూర్ నగర్ వార్త

## నేరేడుచర్ల సహకార సంఘంలో జీలుగు విత్తనాలు సిద్ధం

**నేరేడుచర్ల మే 30 ప్రభాతవార్త**

నేరేడుచర్ల సహకార సంఘంలో వానాకాలం పంటకు జీలుగు విత్తనాలు సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి జావిద్ గురువారం తెలిపారు. 30 కిలోల జీలుగు విత్తనాల బ్యాగు రూ.1,116లు అని, అవసరమైన రైతులు పట్టాదార్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో సంప్రదించి సోమవారం నుండి రైతులు జీలుగు విత్తనాలు తీసుకోవచ్చన్నారు.

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవలు

**మేళ్లచెరువు మే 30 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవలు, హారతులు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అన్నప్రసాద వితరణ, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక విష్ణు వర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు పండ్లు, అల్పాహారం పంపిణీ

**హుజూర్‌నగర్‌టౌన్ మే 30 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన యువజన నాయకుడు కోలపూడి చంటి (శ్రీనాథ్) తన పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి అనంతరం పేదలకు, అనాథలకు పండ్లు, అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా పేదలకు తన వంతుగా కడుపునింపే ప్రయత్నంగా పండ్లు, అల్పాహారం అందించానని ఇలా పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, శ్రీమాన్, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**హుజూర్‌నగర్‌రూరల్ మే 30 ప్రభాతవార్త**

ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి స్వర్ణ, పిఎసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీలుగు 30 కేజీల బస్తాకు గాను రూ.1,116లు చెల్లించి విత్తనాలు పొందాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా నాణ్యమైన విత్తనాలు అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోరైతులు పాల్గొన్నారు.



# వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కళ్యాణం

నాగారం, మే 30, ప్రభాతవార్త :





నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 29వ వార్షిక ఉత్సవాలలో భాగంగా చివరి రోజు వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కళ్యాణ వేడుకల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 8వ తరం ముని మనుమడు వెంకటాద్రి స్వామి మేడోజు ముత్తాచారి జ్ఞాపకార్థం వారి కుమారుడు 13 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్చినీ దేవాయశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఆర్చినీ దేవాయశాఖ ఆధ్వర్యంలో 50 లక్షల వ్యయంతో నిర్మించిన కళ్యాణ మండపడు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అని అన్నారు. గ్రామస్తులు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో పూలమాలతో సత్కరించారు. గ్రామంలోని 1000 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆకుల బుచ్చిబాబు, దేవాలయ కమిఈ చైర్మన్ మేడోజో పోతులూర ఆచారి, ప్రధాన కార్యదర్శి మేడోజు రామ బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు బొల్లు వీరయ్య నాయుడు, ఆకుల వెంకటయ్య గౌడ్, కోశాధికారి ఆకుల శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శిలు మేడోజు ఆంజనేయులు చారి, బానోజు పోతులూర ఆచారి, అర్గనైజర్ మామిడి సత్యనారాయణ, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## నేడు నల్లగొండలో జరిగే టీచర్స్ ఫెడరేషన్ విద్య విద్యా సదస్సును జయప్రదం చేయాలి

తిరుమలగిరి, మే 30, ప్రభాతవార్త :



నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలో డెమోక్రాటి టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగు విద్యా సదస్సును ఉపాధ్యాయుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జి. ఆనంద భాస్కర్ కోరినారు. ఈ సదస్సులో అఖిల భారత విద్యాహక్కు వేదిక ప్రిసైడింగ్ మెంబర్ ప్రొఫెసర్ మారగోపాల్, వీక్షణ మాస పత్రిక ఎడిటర్ వేణు గోపాల్ ప్రసంగిస్తారు. తదుపరి ఉద్యోగ విరమణ చేస్తున్న డీటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏం. సోమయ్య, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ వెంకట్రాములు, నల్లగొండ జిల్లా డీటిఎఫ్ అధ్యక్షులు కుర్షిద్ మియాలకు రిటైర్మెంట్ సందర్భంగా అభినందన తెలియజేయటం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి, నరేష్, గూడా వెంకటేశ్వర్లు, ఉమారాణి, జానయ తదితరులు పాల్గొన్నారు

## కార్మిక వర్గ ఐక్య ఉద్యమాల దిక్సూచి సిఐటియు

### -సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

మోత్కూర్ ప్రభాతవార్త:




కార్మిక వర్గ ఐక్య ఉద్యమాల దిక్సూచి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మోత్కూర్ రైస్ మిల్లు హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఏగురావేయడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి, హమాలీ లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు దొండ నాగరాజు, ఉపాధ్యక్షులు గుంటి ఉపేందర్, నాయకులు కొంగరి నరసింహ, కుర్మేటి విక్రమ్, ఎండి.అబ్బాస్, హమాలీ యూనియన్ నాయకులు సంతోషన, రోహిత్, గుంటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామికి ఇత్తడి తొడుగు బహుకరణ

మోత్కూర్ ప్రభాతవార్త:



మండలంలోని అనాజీ పురంలోని శ్రీ అబ యాంజనేయ స్వామికి దా తలు ఇత్తడి తొడుగు బప ూకరించారు. హైదరాబాద్‌కు చెందిన కుంచాల మధురాంరెడ్డి రాధిక దంపతులు రూ .1. 25లక్షల విలువ గల ఇత్తడి తొడుగును బప ూకరించారు. దాతలు అభ యాంజనేయ స్వామి వారి ఇత్తడి తొడుగును ప్రత్యేక పూజలు జరిపి స్వామి వారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్మాణ దాత గోరుపల్లి సంతోష్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం

మోత్కూర్ ప్రభాతవార్త:



మండలంలోని సుందరయ్య కాలనీకి చెందిన వల్లాల రామకృష్ణ వెన్నుపూస విరిగి అనారోగ్యంతో బాధ పడుతున్నందున్న గురువారం యాదవ సంఘం తరపున రూ.15వేలు ఆర్థిక సహాయం రామకృష్ణకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ శ్రీను, యాదవ సంఘం నాయకులు పురుగుల మల్లయ్య, జంగ సతీష్, అవిశెట్టి రాజాలు, పురుగుల రమేష్, జంగా నరేష్, పురుగుల సోమన్న, బుర్ర మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికలను సిద్ధం చేయాలి

### - అదనపు కలెక్టర్ ప్రియాంక

ప్రభాతవార్త, సూర్యాపేట:



త్రాగు నీటి సరఫరాకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్ నందు మిషన్ భగీరథ అధికారులు, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కోదాడ పట్టణానికి అమృత్ 2.ఓ పథకంలో భాగంగా గతంలో 25.8 కోట్లు మంజూరయ్యాయని భవిష్యత్ తరాలకు త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రణాళిక సిద్ధం చేయాలరి, పనులు జరిగేటప్పుడు ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా చూడాలని ఆదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు త్రాగునీటి సరఫరా కొరకు పట్టణ ప్రాంతంలో సరఫరాఆగుటకు పబ్లిక్ హెల్త్ అధికారులు మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ అధికారులు సమన్వయంగా పరిశీలించి నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వివి అప్పారావు, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మిషన్ భగీరథ ఎస్పీ వేంకటేశ్వర్లు, డి. శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ అధికారి కె. వెంకటేశ్వర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు

మోత్కూర్ ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని క్యూ న్యూస్ ఆఫీస్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గురువారం మోత్కూర్ మున్సిపల్ కాంగ్రెసన అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, బయ్యని రాజు, కోమటి మత్స్యగిరి కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలుపు తథ్యమని మల్లన్నకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోత్కూర్‌లో కాంగ్రెస్ శ్రేణులు చేసిన కృషిని తీన్మార్ మల్లన్న అభినందించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇస్త్రీ డబ్బా దగ్ధం

తుర్కపల్లి ప్రభాతవార్త:

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇస్త్రీ డబ్బా పూర్తిగా దగ్ధమైన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎడపల్లి శోభ ఇస్త్రీ షాపు నడుపుకుంటూ జీవనం సాగించేవారు. బుధవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇస్త్రీ డబ్బా పూర్తిగా దగ్ధమైంది. అందులో 50 జతల బట్టలు, ఇంటి రిజిస్ట్రేషన్ కాగితాలు, రూ.5వేలు పూర్తిగా దగ్ధమయ్యాయి. నిరుపేద కుటుంబానికి చెందిన శోభను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని పలువురు కోరారు.



## తెలంగాణ చిహ్నం, పాటలో మార్పులు ఉపసంహరించుకోవాలి

-సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ చిహ్నం, అదేవిధంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా రూపకల్పన చేసే క్రమంలో చిహ్నంలో ఉన్న కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్‌ను, అదేవిధంగా జయ జయహే గీతంలో ఉన్న పదాలను రాచరికపు ఆనవాళ్ళ పేరుతో తొలగించాలని వార్తలు వస్తున్న నేపథ్యంలో అలాంటి ఆలోచనను పునరాలోచన చేయాలని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులకు ప్రతి ఉద్యమకారుడు, కవులు, కళాకారులు, రచయితలు, ప్రతి ఒక్కరు రాజకీయాలకతీతంగా స్పందించాలని కోరారు.

## దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ అభినందనీయం

-పందిరి నాగిరెడ్డి



**మునగాల ప్రభాతవార్త:** గురువారం మునాల మండలం ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాత నారపరాజు నరసింగరావు, ఉమా మహేశ్వరి దంపతులు సేవా దృక్పథంతో వృద్ధులకు అన్న ప్రసాదం, అరిటిపండ్లు అందజేయడం అభినందనీయం అని పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నారు. దాత నరసింహగరావు దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రెటరీ ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ సలహాదారు ఎస్ఎస్ రావు, ఫౌండేషన్ సభ్యులు పనస నాగేశ్వరరావు, ఇంద్రశేఖర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, రామకృష్ణ, నాగరాజు, భవ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన రాగిజావ పంపిణీ కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త, మే 30:*

దాతృత పౌండేషన్ అధ్వర్యంలో ఎండాకాలంలో రెండు నెలల నుంచి హాలియా ప్రధాన సెంటర్‌లో నిర్వహిస్తున్న రాగిజావ పంపిణీ కార్యక్రమం గురువారంతో విజయవంతంగా ముగిసిందని దాతృత పౌండేషన్ నల్లగొండ ప్రెసిడెంట్ కాంసాని వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పౌండేషన్ ద్వారా నిర్వహించిన రాగి జావ పంపిణీ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలియజేశారు. మునుమందు మరెన్నో మంచికార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మారుపాక మల్లీఖార్జున్‌గౌడ్, వద్దే సతీష్‌రెడ్డి, చలమల వెంకట్‌రెడ్డి, అనుముల ప్రశాంత్, ఐతగోని సతీష్ , మారోజు సుబ్రమణ్యం, చిట్టిమళ్ల శివ, కిరణ్, అనిల్, యాజాజ్, రాకేష్, మనోజ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో గురువారం పలు కుటుంబాలను ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. గ్రామానికి చెందిన గుంటి బాలమ్మ గుండెపోటుతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, ఓబీసీ సెల్ రాజాపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ I పరీక్ష పకడ్బందిగా నిర్వహించాలి





- ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరు
- కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి
- కలెక్టరన వెంకట్రావు

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

జిల్లాలో వచ్చే జూన్ 9న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, అదనపు కలెక్టర్ ఎం. నాగేశ్వర రావుతో కలిసి సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ,జూన్ 9వ తేదీన ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహించ నున్న గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అదేవిదంగా స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించ డంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిం చారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9745 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్, త్రాగునీరు. టాయిలెట్స్ ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్ ఫోన్ అలాగే బూట్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని ఆదేశించారు. నియమించిన వివిధ విభాగాల అధికారులు నిబద్దతతో బాధ్యతాయుకతంగా పనిచేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ స్టాల్ చేపట్టాలని, అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అదేవిదంగా ప్రశ్నాపత్రాలు ఎట్టి పరిస్థితిలో కూడా పరీక్షా ముగిసే వరకు బయటకు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి అదనపు ఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట మైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జూన్ 3 నుండి 19 వరకు చేపట్టే బడిబాట బ్రోచర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, యస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కో ఆర్డినేటర్ డా॥ వెంకటేశమ్, డి.ఈ.ఓ అశోక్, ఏఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం





- త్వరలో మహిళా శక్తి పాలసీ
- నాణ్యతే కొలమానం
- ప్రాజెక్ట్ ద్వారా మెరుగైన శిక్షణ అందిస్తాం
- సందీప్ కుమార్ సుల్తానియా

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆదిశగా మహిళా సంఘాలకు మెరుగైన శిక్షణలు కల్పిస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా అన్నారు. గురువారం ఆత్మకూరు ఎస్ మండలంలో మహిళ స్వశక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు అందించే లక్ష్యంతో రాష్ట్రంలో 70 లక్షల జతల దుస్తులు కుట్టిచ్చే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. అన్ని జిల్లాలో 45 రోజుల్లో మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఎంతో బాధ్యతాయుతంగా దుస్తులు నాణ్యతతో సిద్ధం చేస్తున్నారని సూర్యాపేట జిల్లాలో పర్యటించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో దుస్తులు ప్రయివేట్ సంస్థలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘాల ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాలలో ఒక్కొక్క మహిళా రోజుకు 7 జతలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ పరంగా మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలలో మహిళ కమిటీలు చేపట్టామని త్వరలో మహిళ పాలసీ చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండలంలో కట్టింగ్ మిషన్లు అందించడం జరుగుతుందని ఇకపై ప్రతి పనిలో మహిళా సంఘాలకు చేయూత కల్పించన్నుట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో మహిళకు మెరుగైన శిక్షణ ఇచ్చి రెడీమేడ్ దుస్తులలో చేయూత కల్పించడం జరుగుతుందని అన్నారు. తదుపరి మహిళలు కుడుతున్న తీరును పరిశీలించి జిల్లాలో 74 శాతం పూర్తి చేసినందుకు మహిళను, జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో 23 మండలాల్లో గల 783 ప్రభుత్వ పాఠశాలలో 43245 విద్యార్థుల దుస్తులకు గాను 62 ప్రాంతాల్లో 721 మహిళా సంఘాల సభ్యులచే ఇప్పటి వరకు 31940 మంది విద్యార్థులకు దుస్తులు సిద్ధం చేశామని అలాగే మిగిలిన దుస్తులు నిర్దేశించిన సమయంలోపు అందించడం జరగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు ఆదాయ వనరులు పెంపొందే దిశగా మెరుగైన శిక్షణ కల్పిస్తామని అలాగే ఎకనకడకూడా రాజీ పడకుండా నాణ్యమైన దుస్తులు అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి పాఠశాలల పున ప్రారంభం నుండి నూతన దుస్తులు ధరించి వచ్చే విదంగా అన్ని పాఠశాలలు ప్రధానోపాధ్యాయులకు సూచనలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, సి.ఈ.ఓ అప్పారావు డి.ఈ.ఓ అశోక్, ఎపిడి సురేష్ కుమార్, ఎంపీడీఓ ఎమ్‌పిఓ సంజీవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త :** బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను కోరారు. గురువారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో బడిబాట కార్యక్రమంపై వివిధ శాఖల సమన్వయ కమిటీకి ఆయన ముఖ్యఅతిదిగా హాజరై మాట్లాడారు. వచ్చే జూన్ 3వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైట్ టూ ఎడ్యుకేషన్, విద్యా హక్కులో భాగంగా 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా బడికి వెళ్లాలని, అందుకోసం గ్రామాలలో, హ్యాబిటేషన్‌లలో పిల్లలను గుర్తించాలని, దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న వసతులను, పథకాలను, నాణ్యమైన విద్యపై తల్లిదండ్రులకు, కమ్యూనిటీ పెద్దలకు వివరించాలన్నారు. అంగన్వాడీలలో బడికి వెళ్లే పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, బడిపిల్లల తక్కువ నమోదు ఉన్న పాఠశాలలను గుర్తించి తల్లిదండ్రులు, కమ్యూనిటీ పెద్దలకు వివరించాలన్నారు. అంగన్వాడీలలో బడికి వెళ్లే పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చించాలని, బడిపిల్లల తక్కువ నమోదు ఉన్న పాఠశాలలను గుర్తించి తల్లిదండ్రులు, కమ్యూనిటీ పెద్దల సహకారంతో ప్రభుత్వ బడులలో చేర్పించాలని, మధ్యలో బడి మానేసిన పిల్లలను గమనించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో కలిసి అర్హత కలిగిన తరగతులలో వారిని తిరిగి చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా అందజేసే డ్రెస్సులు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాలు, డిజిటలైజేషన్ తరగతులపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే జూన్ 3వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమం కోసం మండల స్థాయి కమిటీలు ఈనెల 31న సమావేశమైన క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆశా, అంగన్వాడీ, స్వయం సహాయక మహిళా సమాఖ్యల సమన్వయంతో ఇంటింటి ప్రచారంతో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. బడి బాట కార్యక్రమంలో జూన్ 3 నుండి 11వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని, 3వ తేదీన గ్రామస్థాయి డ్రైవ్ చేపట్టి స్వయం సహాయక సంఘాలు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో ప్రమాణాలు, ర్యాలీలు నిర్వహించాలని, 4వ తేదీన ప్రతి ఇంటికి వెళ్లి పాఠశాలకు వెళ్లే విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని, స్కూళ్లకు వెళ్లే విద్యార్థుల వివరాలను విలోజి ఎడ్యుకేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని, 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందించే వసతుల పట్ల అవగాహన కలిగించి నమోదు చేయించాలని, 11న గ్రామ సభల ఏర్పాటు చేయాలని అన్నారు. 12న విద్యార్థులకు స్వాగత దినోత్సవం ఏర్పాటు చేసి పాఠశాలలను అందంగా పండుగ వాతావరణంలో అలంకరించాలని, రంగోలి తదితర ఉత్సాహ కార్యక్రమాలు రూపొందించాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన వసతులను వివరించాలని, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, కమ్యూనిటీ వారితో పేరెంట్ టీచర్ మీటింగ్లు ఏర్పాటు చేయాలని, చేపట్టిన పనులను ప్రారంభించాలని, టెక్ట్స్ బుక్స్, డ్రెస్సులను విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో మంచి ప్రతిభ కనబరచిన, మంచి హాజరు కలిగిన విద్యార్థులను మెచ్చుకోవడంతో పాటు అందుకు ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను సన్మానించాలని తెలిపారు. 13న తరగతి వారిగా విద్యార్థులు తయారు చేసిన విద్యా ప్రమాణాలకు సంబంధించి పోస్టర్లను, చార్ట్‌లను ప్రదర్శించి తరగతి గదులను డెకరేట్ చేయాలని తెలిపారు. 14న సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఏర్పాటు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, కమ్యూనిటీ పెద్దలను భాగస్వామ్యం చేయాలని, పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఉన్నత పాఠశాలలకు సంబంధించి విద్య యొక్క ప్రాముఖ్యత, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలపై సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులతో ప్రదర్శించాలని, 15వ తేదీన సహిత విద్య, బాలికల విద్యా దినోత్సవం జరుపుకోవాలని, బడి బాట కార్యక్రమంలో గుర్తించిన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను భవిత కేంద్రాలలో, పాఠశాలల్లో చేర్పించాలని, ఈ కేటగిరిలో వారిని వంద శాతం నమోదు చేయాలని తెలిపారు. గ్రామాలలో, ఆవాసాలలో ఎటువంటి బాల కార్మికులు లేకుండా చూడాలని, గుర్తించిన వారందరిని పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 18వ తేదీన డిజిటల్ తరగతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తరగతి వారిగా విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని, మొక్కలు పెంచే బాధ్యతను వారికే అప్పగించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన విషయాన్ని ఇంటింటా చదువుల పంట అనే యాప్ గురించి తల్లిదండ్రులకు తెలియచెప్పాలని అన్నారు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో పాఠ్య పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయడం జరుగుతున్నదని, ఉపాధ్యాయులకు ఇంగ్లీషు బోధనలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు తెలియచెప్పాలని అన్నారు. 19న క్రీడా దినం ఏర్పాటు చేసి విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, ఫుట్బాల్ తదితర ఆటల పోటీలు నిర్వహించాలని, బడిబాట కార్యక్రమాల లక్ష్యం ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచడమేనని, వారికి నాణ్యమైన విద్య అందించడమేనని, అందుకోసం సంబంధిత శాఖలు కృసి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, భువనగిరి ఆర్‌డిఓ అమరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# గోవుల మృతిపై విచారణకు కలెక్టర్ ఆదేశాలు



## కంటెయినర్‌లో మృతి చెందిన గోవుల ఉదంతంపై విచారించిన అధికారులు

**మఠంపల్లి మే 30 ప్రభాతవార్త :** మండలంలోని మట్టపల్లి చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న కంటెయినర్‌లో ఊపిరాడక గోవులు మృతి చెందిన సంఘటనపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. కో ర్టు ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి గోవులు ఎలా మృతి చెందాయి, కంటెయినర్ పరిశీలన అంశాలపై నివే దిక సమర్పించేందుకు అధికారులు పలువురిని సమాచారం అడిగి తెలుసుకున్నారు. జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి అశోదా కుమారస్వామి మట్టపల్లి గోశాలలో రెండు గోవులు కాళ్లు విరిగి చికిత్స పొందుతూ ఒక గోవు మరణించింది. మరణించిన ఎద్దును పరిశీలించి సంఘటన పూర్వపరాలు తెలుసుకున్నారు. పశువుల రవాణా సమయంలో భారత ప్రభుత్వ పశు రవాణా నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం పశువులు రవాణా చేయడానికి అవి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి, పశు వైద్యాధికారి ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి. పశువుల రవాణాకు వినియోగించే వాహనంలో పశువుకు, పశువుకు మధ్య 2 మీటర్ల చదరపు విస్తీర్ణం ఉంచాలని, కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేయాలని, తాగు నీరు, పశుగ్రాసం అందుబాటులో ఉండాలని, పశువులను రాత్రిపూట మాత్రమే రవాణా చేయాలని ఇటువంటి నిబంధన లేమీ కంటెయినర్‌లో పశువులు తురలించే వారు పాటించలేదని, 11 పశువులను తరలించే వాహనంలో 26 పశువులను తరలించడం, వాటి కాళ్లు కట్టి బంధించడం, సుదీర్ఘంగా రవాణా చేయడం, కిందకు దింపకుండా ఉంచడం వల్లనే పశువులకు శ్వాస ఆడక 17 ఎద్దులు మరణానికి కారణంగా గుర్తించడం జరిగిందని వార న్నారు. పశువులు చనిపోయాక పోస్ట్ మార్టమ్ నిమిత్తం పలువురు వైద్యాధికారులు పోస్ట్ మార్టమ్ నిర్వహించడం జరిగిందని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి పోలీసులు కఠినంగా వ్యహరించాలన్నారు. వారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 15 ఎద్దులు మరణించడంపై విచారణ చేసి నివేదికను కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందని వారన్నారు.

# మంజూరుకాని నిధులు-నిలిపోయిన గదుల నిర్మాణం





ప్రణాళికలేని నిర్మాణాలతో పాఠశాల గేటు మూసివేత

రక్షణ లేని హరిజనవాడ పాఠశాల

**రామన్నపేట, మే30 ప్రభాతవార్త :** "కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు"గా మారింది ఇక్కడి పాఠశాల దుస్థితి. పూర్తి వివరాల ప్రకారం మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణం చేయడానికి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు-మన బడి పథకంలో భాగంగా 13లక్షల రూపాయలను కేటాయించింది. కాగా అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం పాఠశాల ఆవరణలో స్థలం ఉన్నప్పటికీ చిట్యాల-భువనగిరి ప్రధాన రహదారి వైపు ఉన్న గేటుకు ఎదురుగా నిర్మాణపు పనులు ప్రారంభించారు. దీంతో పాఠశాలకు ఉన్న ఒకేఒక్క ప్రధాన గేటును మూసివేసి మరో ప్రక్క పాఠశాల ప్రహరీగోడను కూలగొట్టి పాఠశాలకు దారిని ఏర్పాటు చేసారు. ఇక అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం చేపట్టిన పనులకు గత బిఆరెస్ ప్రభుత్వం నిదులు మంజూరు చేయకపోవడంతో బిల్లులు రాక గుత్తేదారు బేస్‌మెంట్ లెవల్ వరకు వచ్చిన పనులను నిలిపివేసి చేతులు దులుపుకున్నాడు. ఇక అప్పటినుండి మొదలయ్యాయి విద్యార్థుల, ఉపాద్యాయుల కష్టాలు. అదికారులు ప్రణాళికబద్ధంగా నిర్మాణపు పనులు చేపట్టకపోవడంతో అటు పాఠశాల ప్రధాన గేటును మూసివేయాల్సి రావడమే కాకుండా మంచిగా ఉన్న ప్రహరీగోడను తొలిచి దారిని ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏర్పాటు చేసుకున్న దారికి అడ్డుగా ఏమి లేకపోవడంతో పశువులు, ఇతరత్రా జంతువులు ప్రవేశించడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని, ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు ఈ పాఠశాల పరిస్థితి పట్ల దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

